జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 259 విశాఖపట్నం | శుక్రవారం 19 మే 2023 | 8 పేజీలు | వెల : 5.00



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.


# ఫీ'జులుం'



**కార్పొరేట్ విద్య... అత్యుత్తమ విద్య... నాణ్యమైన విద్య... పేరేదైనా అంతిమ లక్ష్యం విద్యా వ్యాపారమే. జిల్లాలో ఇప్పుడు అక్షరాలా అదే జరుగుతోంది. పలు రకాల పేర్లతో విద్యా వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వేళ్లూనుకుంటోంది. గతంలో జిల్లా కేంద్రానికే పరిమితమైన పలు కార్పొరేట్ పాఠశాలలు నేడు మండల కేంద్రాలకూ విస్తరించి వేళ్లూనుకున్నాయి. ప్రభుత్వ పాఠశాలల ప్రమాణాలకూ సరితూగని కొన్ని పాఠశాలలూ అనధికారికంగా టెక్నో, ఇ-టెక్నో, కాన్సెప్ట్, ఐఐటి తదితర పేర్లతో ఫీజుల వసూళ్లలో మాత్రం ముందువరుసలో ఉంటున్నాయి. ప్రయివేటు విద్యాసంస్థల ఫీజుల వసూళ్లకు అడ్డుకట్ట వేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జిఒలేవీ జిల్లాలో అమలుకు నోచుకోవడం లేదు.**

శ్రీకాకుళం: తిమ్మిని బమ్మి, బమ్మిని తిమ్మి చేయడంలో కొన్ని ప్రయివేటు విద్యాసంస్థలు ఆరితేరాయి. ఆయా పాఠశాలల్లో సాధిస్తున్న ఫలితాల మాట ఎలా ఉన్నా కరపత్రాలు, బ్రోచర్లు, ప్రకటనల ద్వారా వారు చేస్తున్న ప్రచార పటోపానికి విద్యావంతులైన తల్లిదండ్రులూ మోసపోతున్నారంటే, ఆ ప్రచారం ఏ స్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఈ ప్రచార భ్రమలో పడి ప్రభుత్వ పాఠశాలల్లో సాధిస్తున్న ఫలితాలను పక్కన పడేసి, కార్పొరేట్ పాఠశాలల వైపు తాహతుకు మించి పరుగులు తీస్తున్నారు. ఈ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థుల సంఖ్యను పరిశీలిస్తే తక్కువే. మెరుగైన ఫలితాలు సాధించని విద్యార్థులే ఎక్కువగా ఉంటారు. ఉత్తమ ఫలితాలు సాధించిన అరకొర విద్యార్థులనే ఆయా పాఠశాలలు ప్రచారాలకు వాడుకుంటున్నాయి. ఈ హంగూ, ఆర్భాటాలను ఏమాత్రం పట్టించుకోని తల్లిదండ్రులు ఈ విద్యాసంస్థల మోజులో పడి జేబులు ఖాళీ చేయించుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని అర్హతలు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు విద్యను బోధిస్తూ, ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తున్నారు. (మిగతా 2లో..)

# ప్రపంచ సాంస్కృతిక మార్పిడి మాధ్యమాలుగా మ్యూజియంలు: ప్రధాని



న్యూఢిల్లీ : ప్రపంచ సాంస్కృతిక మార్పిడికి మ్యూజియంలు మాధ్యమాలుగా పనిచేస్తాయని ప్రధాని మోడీ పేర్కొన్నారు. గురువారం ఢిల్లీలోని ప్రగతిమైదాన్‌లో అంతర్జాతీయ మ్యూజియం ఎక్స్‌పో 2023ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. దేశంలోని సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడేందుకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. స్థానిక, గ్రామీణ మ్యూజియంల నిర్మాణంపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని అన్నారు. నేటి సందర్భం భారత్‌లోని మ్యూజియంల ప్రపంచంలో అతిపెద్ద మలుపును తీసుకువస్తాయని చెప్పారు. మ్యూజియంలు యువతకు కేవలం సందర్శనీయ ప్రాంతాలుగా మిగిలిపోకూడదని.. వాటిని తమ కెరీర్ అభివృద్ధికి అవకాశాలుగా మలుచుకోవాలని.. వాటిద్వారా ప్రపంచ సాంస్కృతిక మార్పుకు మాధ్యమాలుగా మారాలని సూచించారు. 47వ అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవాన్ని పురస్కరించుకుని అజాదీకా అమృత్ మహోత్సవ్‌లో మ్యూజియం ఎక్స్‌పోని నిర్వహిస్తున్నారు.

## విశాఖలోమత్స్యకారులతో చంద్రబాబు ఆత్మీయ సమావేశం..



విశాఖపట్నం. విశాఖ జిల్లా, వేపగుంటలో మీనాక్షి కన్వెన్షన్ హాల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మత్స్యకారులతో ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో పాల్గొని నారా చంద్రబాబు మాట్లాడుతూ. ఈ ప్రభుత్వం వచ్చాక గత నాలుగు సంవత్సరాలుగా,మత్స్యకారు లు. జీవన ఉపాధికి అనేక ఇబ్బందులకుగురవుతున్నారని. ఇటువంటి ఇబ్బంది పడుతున్నటువంటి మత్స్యకారులందరికీ అతి కొద్ది నెలల్లోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చంద్రబాబు అన్నారు. అలాగే ఈ జగన్ ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలు అనేక ఇబ్బందులు గురిచేస్తుందని. మన తెలుగు తమ్ముళ్లు గత నాలుగు సంవత్సరాలుగా ఎంతో ఓర్పు సహనంతో ఉన్నారని. పార్టీలో ఉండి ఇబ్బంది పడుతున్నటువంటి ప్రతి ఒక్కరిని తెలుగుదేశం పార్టీ గుర్తుంచుకుంటుందని. మరియు విశాఖపట్నంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు నిత్యం ప్రజలకు మేలు జరిగే విధంగా అనేక కార్యక్రమాలు చేస్తూ. పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులను కార్యకర్తలను టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చాక విశాఖపట్నంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని చంద్రబాబు అన్నాడు.. ఈ ముత్యకారుల ఆత్మీయ సమావేశంలో. ఎమ్మెల్యేలు. మాజీ ఎమ్మెల్యేలు. మాజీ మంత్రులు .తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తో పాటు. బీసీల కులానికి చెందిన. బీసీ సెల్ విశాఖ పార్లమెంటరీ ప్రెసిడెంట్ తమ్మిన విజయ్ కుమార్ మరియు టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ. బీసీ సెల్ నాయకులు టిడిపి. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చంద్రబాబు సమక్షంలో పాల్గొన్నారు.

## గృహనిర్మాణశాఖపై జగన్ సమీక్ష



అమరావతి : గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఏపీఎస్‌హెచ్‌సీఎల్ చైర్మన్ దవులూరి దొరబాబు, టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి సాయి ప్రసాద్, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ కె విజయానంద్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, గృహనిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి కె వి వి సత్యనారాయణ, సీసీఎల్‌ఏ సెక్రటరీ ఏ ఎండీ ఇంతియాజ్, ఏపి టిడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ లక్ష్మీషా, మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టర్ వీ జీ వెంకటరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరు..



## కేంద్ర కేబినెట్‌లో మార్పులు..

**కిరణ్ రిజిజు స్థానంలో అర్జున్ రామ్ మేఘ్వాల్..**

ఢిల్లీ: కేంద్ర కేబినెట్‌లో మార్పులు చోటుచేసు కున్నాయి. కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా కిరణ్ రిజిజును గురు వారం తొలగించారు. ప్రస్తుత కేబినెట్‌లో కిరణ్ రిజిజు స్థానంలో అర్జున్ రామ్ మేఘ్వాల్‌కు అతని ప్రస్తుత పోర్ట్‌ఫోలియోలకు అదనం గా న్యాయ మంత్రిత్వ శాఖలో స్వతంత్ర బాధ్యతలు అప్పగించబడ్డాయి.. కిరెన్ రిజిజు ఇప్పుడు మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ పోర్ట్‌ఫోలియోను నిర్వహిస్తారు..

## డిప్యూటీ సీఎంగా డీకే శివకుమార్ అంగీకారం..



ఢిల్లీ: సుదీర్ఘ మంతనాల తర్వాత కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి వ్యవహారం కొలిక్కి వచ్చింది. కర్ణాటక కొత్త సీఎంగా సిద్ధరామయ్యను ఎంపిక చేసినట్లు ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అధికారికంగా ప్రకటించారు..ఉపముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ఒక్కరే ఉంటారని తెలిపారు. దీంతోపాటు పార్లమెంట్ ఎన్నికల వరకు పీసీసీ చీఫ్‌గా కూడా డీకే కొనసాగుతారని చెప్పారు. ఎల్లుండి మధ్యాహ్నం 12.30కు ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, కేబినెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటున్నారు..

## జల్లికట్టు చట్టబద్ధతపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు..



న్యూఢిల్లీ : సంప్రదాయ క్రీడల అభిమానులకు సుప్రీంకోర్టు గురువారం శుభవార్త చెప్పింది. జల్లికట్టు, కంబల, ఎడ్ల బళ్ల ఆట వంటివాటిని ఇష్టపడేవారికి ఇది ఎగిరి గంతులేసే వార్త.. తమిళనాడులో జల్లికట్టు, కర్ణాటక లో కంబల, మహారాష్ట్రలో ఎడ్లబళ్ల పోటీల నిర్వహణకు అనుకూలంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన చట్టాలు రాజ్యాంగబద్ధమైనవేనని సర్వోన్నత న్యాయస్థానం తీర్పు చెప్పింది. జంతువులపై క్రూరత్వం నిరోధక చట్టానికి ఈ రాష్ట్రాలు సవరణలు చేయడాన్ని సమర్థించింది.. సుప్రీంకోర్టు గురువారం ఇచ్చిన తీర్పులో ఈ రాష్ట్రాలు చేసిన సవరణలు సరైనవేనని చెప్పింది. ఈ సవరణలను 'కలరబుల్ లెజిస్లేషన్స్' అని చెప్పలేమని తెలిపింది. భారత రాజ్యాంగంలోని ఏడో షెడ్యూలు, రెండో జాబితాలోని 17వ ఎంట్రీ ప్రకారం ఈ సవరణలను చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని స్పష్టం చేసింది. జస్టిస్ కేఎం జోసఫ్, జస్టిస్ అజయ్ రస్తోగీ, జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ హృషీకేశ్ రాయ్, జస్టిస్ సీటీ రవి కుమార్‌లతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పు చెప్పింది..

## ఇవేం ఉత్తర్వులు.. గంగిరెడ్డి బెయిల్ రద్దు అంశంలో సీజేఐ అసహనం



ఢిల్లీ: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు సందర్భంగా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ డీవై చంద్రచూడ్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.. బెయిల్ రద్దు చేసి జూన్ 30 తర్వాత మళ్లీ బెయిల్ ఇవ్వాలని వెంటనే ఉత్తర్వులు ఇవ్వడంపై సీజేఐ ఆశ్చర్యం వెలిబుచ్చారు. ఇవేం ఉత్తర్వులంటూ అసహనం వ్యక్తం చేస్తూ ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు. వివేకా హత్య కేసులో నిందితుడు (ఏ1) ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు ఉత్తర్వుల షరతును ఆయన కుమార్తె సునీత సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. హంతకులు బయట ఉంటే తప్పుడు సంకేతాలు వెళ్తాయని సునీత పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం.. విచారణను వెకేషన్ బెంచ్‌కు బదిలీ చేసింది. సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ వచ్చే వారం పిటిషన్‌పై విచారణ జరపనుంది..


జై భీమ్

బహుజనులు అంటే ఎవరు?
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్క మైనారిటీ SC,ST,BC,OC కులాల్లో ఉన్న ప్రజలందరు బహుజనులే

ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం సాధించడమే

ఆలోచించండి!
➤2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO) వారు కులాల జనాభా నిష్పతి
➤BC 41%, SC 20%, ST 9%, OC 30%
➤ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ BC 27%, SC15.5%, ST 7.5%, OC 50%
ఆలోచించండి!
రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది

50% రిప్రజెంటేషన్
మహిళలకు 50% రిప్రజెంటేషన్ (రిజర్వేషన్స్) కల్పించడమే మా ధ్యేయం

బీసీలను సీఎం చెయ్యాలి
డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చెప్పిన మాస్టర్ కీ ని సాధించడమే మా నినాదం
అధిక జనాభా ఉన్న BCని CM చేయాలనేది లక్ష్యం

మనం గెలవాలంటే MAM ను ఆచరించాలి
MAM అంటే
M : ఆశయా లకు, నీకు ,మద్దతు ఇచ్చే వాళ్ళని మెంబర్స్ గా చేసుకోవాలి, నిన్ను ఇష్టపడే వాళ్ళని నాయకుడిగా నామినేట్ చేయాలి
A : నిన్ను నీ కమిటీలను కాపాడటానికి అడ్వకేట్స్ కమిటీని పెట్టాలి
M : నిన్ను ప్రపంచానికి పరిచయం చేసి నాయకుడుగా గెలిపించడానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మీ చేతిలో ఉండాలి

5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి MLA గా MLC గా ఉండాలని సమర్థిస్తుంది

కుల రహిత సమాజం
డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోరుకున్న కులరహిత సమాజం కోరకు కులాంతర వివాహం చేసుకున్న వారి పిల్లలకు మరియు కులం వద్దు అనేవారికి సమతా కులం అని నమోదు చేయటానికి మద్దతు.

శివ భాగ్య రావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

## ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో విజయవాడలో మినీ మహానాడు ఏర్పాట్లు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ ఆటోనగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టిడిపి పార్టీ వ్యవస్థాపకుడు అన్న నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా మినీ మహానాడు కార్యక్రమాలకు దగ్గరుండి వాణిజ్య విభాగం అధ్యక్షులు సోలంకి రాజు. కొంతమంది టిడిపి కొంతమంది నాయకులు పర్యవేక్షణలో జరిగినవి..ఏర్పాట్లు పనులను పరిశీలిస్తున్న జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు నెట్టెం రఘురాం. ప్రధాన కార్యదర్శి వాసం ముని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కాకు మల్లికార్జున యాదవ్ గార్లు పర్యవేక్షించు మహానాడుకు ఏర్పాట్లు సమకూర్చినటువంటి వారిని అభినందించారు

## తస్మాత్ జాగ్రత్త మద్యం మత్తులో వాహనాలు నడిపితే జైలుకే....

**మద్యం సేవించి వాహనాలు నడిపిన 12 మందికి జైలు శిక్షా మరియు జరిమానా విధించిన న్యాయస్థానం వారు.**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి యన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమీషనర్ క్రాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్ వారి అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది. ఈ నేపథ్యంలో ది.18-05-2023 వ తేదిన 1వ, 2వ మరియు 4వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 12 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా, గౌరవ మేజిస్ట్రేట్ ఈ క్రింది విధంగా జైలు మరియు జరిమానా విధించడం జరిగింది. ఒక వ్యక్తికి 19 రోజుల జైలు మరియు రూ.10,000/- జరిమానా,ఒక వ్యక్తికి 18 రోజుల జైలు మరియు రూ.10,000/- జరిమానా,ఒక వ్యక్తికి 15 రోజుల జైలు మరియు రూ.10,000/- జరిమానా,ఇద్దరు వ్యక్తులకు 14 రోజుల జైలు మరియు ఒకొక్కరికి రూ.10,000/- జరిమానా,ఒక వ్యక్తికి 07 రోజుల జైలు మరియు రూ.10,000/- జరిమానా,ఇద్దరు వ్యక్తులకు 05 రోజుల జైలు మరియు ఒకొక్కరికి రూ.10,000/- జరిమానా,ఒక వ్యక్తికి 04 రోజుల జైలు మరియు రూ.10,000/- జరిమానా, మిగిలిన ముగ్గురు వ్యక్తులకు ఒకొక్కరికి రూ.10,000/- జరిమానా విధించడం జరిగింది.ఎక్కువ ప్రమాదాలు మద్యం సేవించి వాహనం నడపడం వలన జరుగుతున్నాయి. ఒక ప్రమాదం వలన ఎన్నో కుటుంబాలు చిన్నా బిన్నం అవుతున్నాయి.ఒక వ్యక్తి మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదం చేయడం వలన తనతోపాటు ఎదుటి వ్యక్తి మరియు అతని కుటుంబం ఇబ్బందులు పడటం జరుగుతుంది.మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడి జైలుకు వెళితే:విద్యార్ధులు వారికి ఉద్యోగ అవకాశాలు మరియు ఫారెన్ పాస్ పోర్ట్ వంటి విషయాలలో ఇబ్బందులు ఎదురుకోవాల్సి వుంటుంది మరియు ఉద్యోగస్తులు వారి ఉద్యోగాల నుండి తొలగించే ప్రమాదం వుంది. కోర్ట్ వారు కుడా మద్యం సేవించి వాహనములు నడపడాన్ని త్రీవ్రంగా పరిగణిస్తున్నారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది.కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్. తెలియజేయటం జరిగింది.

## అక్రమ సంపాదన కోసం..దుర్గగుడి ఈవో లెటర్ హెడ్ పై అనధికారికంగా సంతకం చేసిన ఏ ఈ రెడ్డి..సస్పెండ్ చేసిన దుర్గగుడి ఈవో



ఎన్టీఆర్ జిల్లాప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ ఇంద్రకీలాద్రిశ్రీలక్ష్మి మహా యజ్ఞం అక్రమాల లో ఫస్ట్ వికెట్ ఔట్..ఇంద్రకీలద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఏ ఈ ఓ రెడ్డి నీ సస్పెండ్ చేసిన దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భ్రమరాంబ. లక్షలాది రూపాయలు అక్రమ సంపాదన కోసం.దుర్గగుడి ఈవో లెటర్ హెడ్ పై అనధికారికంగా సంతకం చేసిన రెడ్డి..బ్లాక్ లిస్ట్ లో పెట్టిన కాంట్రాక్టర్ రవికి ఎక్స్ పీరియన్స్ సర్టిఫికేట్ ఇచ్చిన ఏఈఓ రెడ్డి.. ఏఈఓ రెడ్డి సర్టిఫికెట్ తో మహా యజ్ఞంలో చివరి రోజు బోజనాలు కాంట్రాక్ట్ దక్కించుకున్న రవి..మహా యజ్ఞం ముగింపు రోజున 20 వేల మందికి భోజనాలు కోసం టెండర్స్ పిలిచిన ఎండోమెంట్స్..ఉన్నతాధికారులకు సమాచారం లేకుండా లెటర్ హెడ్ దుర్వినియోగం చేసి సర్టిఫికేట్ ఇచ్చిన ఏఈఓ రెడ్డి... ఈ విషయంపై శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి చైర్మన్ .మరియు సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని. దీని వెనక ఉన్న మరి కొంతమంది వ్యక్తులపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి..

# ప్రథమ చికిత్స సేవల సైన్యాన్ని తయారు చేస్తున్నాం: డాక్టర్ కోలా విజయ శేఖర్

. ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ ఆల్మైటీ నర్సింగ్ హోమ్స్ భవానిపురం లోసెయింట్ జాన్ ఆంబులెన్స్ అసోసియేషన్, ఆంధ్ర ప్రదేశ్, అమరావతి విజయవాడ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స సేవల సైన్యాన్ని తయారు చేస్తున్నామని డాక్టర్ కోలా విజయ శేఖర్ వెల్లడించారు. గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో. మాట్లాడుతూ.గత 25 సంవత్సరములు గా జిల్లా వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతున్న సెయింట్ జాన్ ఆంబులెన్స్ అసోసియేషన్ ఫస్ట్ ఎయిడ్, హోమ్ నర్సింగ్ ,పవర్ మెడిసిన్ ,శానిటేషన్, కోర్సుల యందు శిక్షణ ఇచ్చి, పరీక్షానంతరం సర్టిఫికెట్సు ఇచ్చి ఎంతోమందికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.

సెయింట్ జాన్ ఆంబులెన్స్ అసోసియేషన్ అనేది బ్రిటిష్ మహారాణి కాలంలో యునైటెడ్ కింగ్డమ్ లండన్ లో





స్థాపించబడింది. మన దేశమునందు న్యూఢిల్లీ నందు హెడ్ ఆఫీస్ ఉండి ఆయా రాష్ట్రముల కార్యాలయముల నుండి రాష్ట్రమంతటా ప్రథమ చికిత్స శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమములో ప్రథమ చికిత్స - ప్రాణ రక్షణ , ప్రాణాపాయ పరిస్థితులలో రోగిని ప్రాణం కాపాడే విధానం, ప్రమాదం సంభవించినప్పుడు వైద్య సహాయ చర్యలను అందించుట , గ్రామాల్లో సంభవించే పాముకాటు, కుక్కకాటు ,విషం సేవించుట, నీట మునుగుట, కరెంట్ షాక్ , మొదలగు ప్రాణాపాయ పరిస్థితులు గురించి అందరికీ అనగా యువతకు, కర్మాగారములలో పనిచేస్తున్న కార్మికులకు,రైతులకు ,విద్యార్థినివిద్యార్థులకు,ఉపాధ్యాయులకు , అధికారులకు , అనధికారులకు , ఆయా ప్రాంతములలో జరుగు ప్రాణాపాయ పరిస్థితుల గురించి వివరించి, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా చేయుటకు కృషి చేయుచున్నామని కోలా విజయ శేఖర్ వివరించారు. కేంద్ర ప్రభుత్వము, ప్లానింగ్ కమిషన్ ద్వారా ప్రవేశ పెట్టబడిన భారత్ సేవక్ సమాజ్ పేరా మెడికల్ కోర్సులను ఒకేషనల్ ట్రైనింగ్ ద్వారా శిక్షణ ఇచ్చి , పరీక్షానంతరం సర్టిఫికెట్ ఇప్పించి, వారు స్వచ్ఛందంగా ఉపాధిని పొందుటకు జెమ్స్ అలైడ్ హెల్త్ ఇన్స్టిట్యూట్ గత 20 సంవత్సరములుగా కృషి చేయుచున్నది. మా వంతు కృషిగా నిరుద్యోగ సమస్య నిర్మూలించుటకు , తద్వారా ఈ శిక్షణ ద్వారా పదవ తరగతి పాసైన యువతనుప్రోత్సహించుచు ,ఎంతోమంది యువత లబ్ధి పొందేలాచేయుచున్నామన్నారు.ఈ సంస్థ లో జరుగుతున్న ప్యారా మెడికల్ కోర్సుల శిక్షణ మరియు మా సంస్థ యందు ఉన్న ఎక్విప్మెంట్ ను పరిశీలించిన తరువాత సెంట్రల్ గవర్నమెంట్ మైన్స్ డిపార్ట్మెంట్ ధన్బాద్ వారు గనులలో పనిచేయుచున్న వారికి, ఇండస్ట్రీస్ల లో పనిచేయుచున్న వివిధ కార్మికులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ ఇచ్చుటకు తకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు.తమ సంస్థ ద్వారా ఈ శిక్షణా తరగతులను నిర్వహించి అర్హత కలవారికి సర్టిఫికెట్స్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

తమ సంస్థల నుండి ఫస్ట్ ఎయిడ్ శిక్షణ పొందిన వారికి ఉద్యోగములు లభించుట, ఉద్యోగముల యందు ప్రమోషన్ కలుగుట ,మరియు గ్రామీణ వైద్యులు గ్రామ గ్రామాలలో వైద్య సేవలను అందించుట, అంటువ్యాధులను నిర్మూలించుటకు కృషి చేయుట, ప్రభుత్వముచే ప్రవేశపెట్టబడిన వివిధ ఆరోగ్య అంశములను ప్రభుత్వముతో కలిసి ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ సాధించుటకు నిర్విరామంగా కృషి చేస్తున్నారని వెల్లడించారు. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమకు ఇచ్చిన అధికార ధ్రువీకరణ పత్రాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వక్కలగడ్డ భాస్కరరావు చేతులు మీదుగా ఆవిష్కరించారు.

మరిన్ని వివరములకు 9849182140 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వక్కలగడ్డ భాస్కర రావు , స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ సెక్రటరీ వాసవి ఫార్మా మార్కెట్ కార్యదర్శి దేవతి,నాగేశ్వరరావు, డాక్టర్ సురేష్ , భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో నిమ్న వర్గాలపై అగ్రకులాలు చేస్తున్న దాడులకు హిందూ మత స్వామీజీలు మరియు సకాలంలో స్పందించని పోలీసులు బాధ్యత వహించాలి: ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం



హిందూ మతం నుండి నిమ్న కులస్తులు వేరొక మతంలోనికి మారడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉపన్యాసాలు పుంఖాను పుంకాలుగా దంచి కొట్టే స్వామీజీలు అదే నిమ్న కులాల వారి మీద హిందూ మత చాందస భావాలను కుల ఉన్మాదాన్ని నెత్తికెత్తుకున్న అగ్రకులస్తులు, పాశవికంగా దాడులకు మానభంగాలకు హత్యలకు తెగబడుతుంటే అప్పుడు మాత్రం మాట్లాడకుండా చోద్యం చూస్తూ, అలాంటి విషయాల్లో నిమ్న జాతులకు అండగా నిలబడకపోవడం ఈ స్వామీజీల కుట్రపూరిత రెండు నాలుకల ధోరణికి నిలువెత్తు నిదర్శనం అని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాగిశెట్టి ధర్మయ్య, రాష్ట్ర సెక్రటరీ జనరల్ డాక్టర్ విస్తర్ల వెంకటరావు, బాపట్ల జిల్లా అధ్యక్షులు నక్కా కాంతారావు ఒక ప్రకటనలో విమర్శించారు.బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ యద్దనపూడి మండలంలోని ధనిక అగ్రకుల భూస్వాములు అక్కడ దళితుల్లో ఉన్న ఐకమత్యాన్ని చూసి ఓర్వలేక మరియు వారికి ఇష్టం లేని వైసిపి పార్టీకి అనుకూలంగా దళితులు ఉన్నారనే కక్షతో దళితుల మీద దాడులకు హత్యలకు పూనుకోవడం, ఆ చర్యలను సమైక్యంగా తిప్పి కొట్టి దళితులు పోలీసు వారికి ఫిర్యాదులు చేయడం భారత రాజ్యాంగం పరంగా నడుచుకోవడం జరిగితే, దళితుల ఫిర్యాదుల మీద చట్టప్రకారం పోలీసు వారు స్పందించకపోవడం, దళితులపైనే పోలీసు వారు తమ జులుం చూపెట్టడం వంటి చట్ట వ్యతిరేక చర్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. వెంటనే గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గారు ఎస్పీ గారు యద్దనపూడి గ్రామాన్ని సందర్శించి పర్చూరు నియోజకవర్గ పరిధిలో లోగడ "కారంచేడు లో జరిగినట్లుగా దళితులను నరుకుతామని అగ్రకులాలు ప్రకటిస్తున్నట్లు తెలుస్తున్న" దరిమిలా వెంటనే ముందస్తు తక్షణ రక్షణ చర్యలను చేపట్టాలని కోరుచున్నాము.ఉచితంగా లభించే భోగభాగ్యాలతో ఊరేగుతూ ఉపన్యాసాలు దంచి కొట్టే స్వామీజీలు నిజంగా హిందూ మతం మీద వారికి ఏమాత్రం అభిమానం ఉన్నా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే ఆ గ్రామాల్లోకి వెళ్లి ప్రజలందరితో మాట్లాడి సామరస్యానికి కృషి చేయాల్సిన అవసరం బాధ్యత ఈ స్వామీజీల మీద ఉన్నదని, అలా వారు పని చేయలేనప్పుడు ఇతర మతాల్లోకి పోవడాన్ని విమర్శించే హక్కు కూడా ఈ స్వామీజీలకు పూజారులకు ఉండదు అనే వాస్తవాన్ని వారు గమనించి తీరాలి అని వారు గుర్తు చేశారు.యద్దనపూడి లో నిమ్న వర్గాలైన మాదిగలపై ఏమాత్రం ఎలాంటి హాని జరిగినా రాష్ట్ర వ్యాప్తంగా దళితులంతా తప్పక ఉద్యమిస్తారని, ఇప్పటికే సహనాన్ని దళితులు కోల్పోయారని, ఎలాంటి నష్టం వాటిల్లినా పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాల్సి ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు.

# ఫీ'జులుం'

(మొదటి పేజీ తరువాయి)


ఇవే అర్హతలు ప్రయివేటు విద్యాసంస్థలు, ప్రధానంగా కార్పొరేట్ పాఠశాలల్లో పరిశీలిస్తే ఎక్కడో తప్ప మచ్చుకైనా కనిపించవు.

### ఇష్టారాజ్యం

జూన్ 12వ తేదీ నుంచి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. ప్రయివేటు విద్యాసంస్థలు అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించాయి. విద్యార్థుల వేట కోసం మండుటెండలోనూ గడప గడపా తొక్కుతున్నాయి. వేసవి సెలవుల్లో అడ్మిషన్లు చేపట్టరాదని నిబంధనలున్నా, ఎవరూ పట్టించుకోవడం లేదు. వీటికితోడు ప్రయివేటు విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ప్రయివేటు విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు 2012 జులై 30వ తేదీన ప్రభుత్వం జిఒ నంబరు 42ను జారీ చేసింది. దీని ప్రకారం ఆయా విద్యాసంస్థలు కల్పించే సౌకర్యాలను బట్టి అర్బన్ పరిధిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యకు విద్యార్థుల నుంచి నెలకు రూ.750, ఏడాదికి రూ.తొమ్మిది వేల లోపు వసూలు చేయాలి. రూరల్ పరిధిలో నెలకు రూ.650, ఏడాదికి రూ.7,800లోపు వసూలు చేయాలి. హైస్కూల్ విద్యకు అర్బన్ పరిధిలో నెలకు రూ.వెయ్యి, ఏడాదికి రూ.12వేల లోపు వసూలు చేయాలి. రూరల్ పరిధిలో నెలకు రూ.900, ఏడాదికి రూ.10,800 లోపు వసూలు చేయాలి. ఈ నిబంధనలు మచ్చుకైనా కనిపించడం లేదు.

## 20వ తేదీన పాలీసెట్ - 2023 ప్రవేశ పరీక్ష ఫలితాల విడుదల

**రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ కమిషనర్, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణా మండలి చైర్మన్ చదలవాడ నాగరాణి**



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 10వ తేదీన నిర్వహించిన పాలిటెక్నిక్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (పాలీసెట్ - 2023) ఫలితాలను 20వ తేది శనివారం విడుదల చేయనున్నామని రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ కమిషనర్, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణా మండలి చైర్మన్ చదలవాడ నాగరాణి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక, నైపుణ్యాభివృద్ధి, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా ఫలితాల విడుదల జరుగుతుందన్నారు. రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణా మండలి 2023-24 విద్యా సంవత్సరానికి సంభందించి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల్లో వివిధ కోర్సులలో ప్రవేశానికి పాలిసెట్ - 2023 పరీక్ష నిర్వహించగా 1,43,625 మంది హాజరయ్యా రన్నారు. పాలిటెక్నిక్ ప్రవేశానికి సంబందించిన వెబ్ కౌన్సిలింగ్ ప్రక్రియ వివరాలను సైతం అదే రోజు ప్రకటిస్తామన్నారు. ఫలితాలు, ర్యాంకుల వివరాలను ప్రవేశ పరీక్ష ఫలితాల విడుదల అనంతరం https://polycetap.nic.in URL నుండి పొందవచ్చని చదలవాడ నాగరాణి వివరించారు.

## గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ పరిదిలోని పోలీస్ డార్మెటరీని ఆకస్మిక తనిఖీ చేసిన నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా



ఎన్.టి.ఆర్.జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఆశ్రయ్ పోలీస్ డార్మిటరీని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్. ఆశ్రయ్ పోలీస్ డార్మిటరీను ఆకస్మికంగా తనిఖీ చేసి, పోలీస్ డార్మిటరీని నిర్వహణ వివరాలను సేకరించడం జరిగింది. అనంతరం ఇతర జిల్లాల నుండి బందోబస్త్ నిమిత్తం వచ్చి డార్మిటరీలో ఉంటున్న సిబ్బందితో మాట్లాడి ఆశ్రయ్ పోలీస్ డార్మిటరీలో వసతి ఏర్పాట్లను గురించి మరియు ఏ బందోబస్త్ లకు వచ్చారు అనే విషయాలను తెలుసుకోవడం జరిగింది. ఆశ్రయ్ పోలీస్ డార్మిటరీలో ప్రతి గదిని క్షుణ్ణంగా పరిశీలించి ఇతర జిల్లాల నుండి బందోబస్త్ నిమిత్తం వచ్చిన సిబ్బంది సౌకర్యార్ధం కూలర్ లను ఏర్పాటు చేయాలని, ఫ్యాన్లను, లైట్స్ లు అన్ని పనిచేసే విధంగా చూడాలని డార్మిటరీని మరియు పరిసర ప్రాంతాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని డార్మిటరీ సిబ్బందికి తగు సూచనలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ గారితో పాటు డి.సి.పి. విశాల్ గున్ని ఐ.పి.ఎస్., గవర్నర్ పేట ఇన్స్పెక్టర్ డి.సురేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మేరుగ నాగార్జునని కలిసిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం



బాపట్ల జిల్లా ప్రజా పాలన మే 18: బాపట్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న మాజీ సైనికుల సమస్యలు తీర్చే క్రమంలో వేమూరు నియోజకవర్గం లో తన దృష్టికి వచ్చిన మాజీ సైనికుల మరియు వార్ విడోస్ యొక్క సమస్యలను పరిష్కరించ వలసిందిగా వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి వర్యులు మేరుగా నాగార్జునని కొల్లూరు లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిసి కోరుతున్న బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాంధ్ర సాంబశివరావు. సమస్యలు తెలుసుకొని వెంటనే సంబంధిత అధికారులకు మాజీ సైనికులు సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించిన సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి వర్యులు మేరుగ నాగార్జునకి తాంధ్ర సాంబశివరావు ధన్యవాదాలు తెలియ జేశారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు షేక్ కరీముల్ల, రాయ్ పూడి శ్రీనివాసరావు, బాషా, కాలహస్తీశ్వర రావు, విడో నాగమణి మొదలగు మాజీ సైనికులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## పత్తికొండలో విస్తరణ విస్తరణ వేగవంతం చేయాలి: కలెక్టర్ సృజన



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి : రహదారి విస్తరణ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సృజన, ఎమ్మెల్యే శ్రీదేవిపత్తికొండ న్యూస్: పత్తికొండ పట్టణంలో రహదారుల విస్తరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సృజన అధికారులను ఆదేశించారు. పత్తికొండ ఆర్డీవో కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆర్అండ్బీ, పంచాయతీరాజ్, రెవెన్యూ అధికారుల సమావేశంలో ఆమె చర్చించారు. నెల రోజుల కిందట పట్టణంలో ప్రారంభించిన రహదారి విస్తరణ పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుమారు 2.50 కి.మీ. మేర చేపట్టనున్న విస్తరణ పనులకు ఎలాంటి అడ్డంకి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. అవసరమైన స్థల సేకరణ, అందుకు అవసరమైన పరిహారం తదితర అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలోని చెరువుల పరిస్థితి, హంద్రీ నీవా ద్వారా చెరువులకు నీరు నింపే ప్రక్రియ పనులపై సంబంధిత శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా ముందుకు సాగకుండా ప్రతిపాదనలకే పరిమితమైన విస్తరణ పనులు సకాలంలో పూర్తయ్యేందుకు సహకరించాలని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే, ఇతర అధికారులతో కలిసి పట్టణంలో విస్తరణ జరగాల్సిన ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ అందుతున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలోని చిన్నహుల్తి సమీపంలోని జగనన్న కాలనీని కలెక్టర్ పరిశీలించారు. దశల వారీగా బిల్లుల మంజూరు, ఇసుక, సిమెంట్, ఇతర సామగ్రి లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు. ఆమె వెంట ఆయా శాఖల అధికారులు పత్తికొండ ఆర్డీవో మోహన్దాసు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వేగేసేన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో 200వ రోజు అన్న క్యాంటీన్



బాపట్ల జిల్లా ప్రజా పాలన మే 18స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల ప్రతి ఒక్క పేదవాళ్లు బాపట్లలో ఏ పని నిమిత్తం వచ్చిన వారు పనులు చేసుకుని మధ్యాహ్నం భోజన సమయానికి అన్నా క్యాంటీన్ కు చేరుకుంటున్నారు ఎంతో ఉపయోగకరంగా నిలిచిన అన్న క్యాంటీన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 200వ రోజు పాలకొల్లు కి చెందిన సిరి ఆక్వాటెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రత్తిపాడులో ఇదేమి ఖర్మ కార్యక్రమంపై మీడియా సమావేశం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో నియోజకవర్గ ఇంచార్జి వరుపుల సత్యప్రభ రాజా నివాసంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి ముగింపు కార్యక్రమంపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యావసర వస్తువుల ధరలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచిందని, దళితులకు 27 పధకాలను రద్దు చేసి అన్యాయం చేసిందని అలాగే అన్ని వర్గాల ప్రజలకి వైసీపీ ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని రాబోయే రోజుల్లో వారందరూ తెలుగుదేశం పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని దివంగత నేత వరుపుల రాజా ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప వివరించి ప్రజల మద్దతు కోరామన్నారు. వరుపుల రాజా ఆశయాల సాధనకు సత్యప్రభరాజాని రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించికుంటామని పలువురు టీడీపీ శ్రేణులు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అమరాది వెంకట్రావు,బద్ది రామారావు,ముదునూరి మురళీ కృష్ణంరాజు,బుద్ధరాజు గోపిరాజు,యాళ్ల జగదీష్,జల్లిగంపల ప్రభాకరావు,వెన్నా శివ, యిటంశెట్టి సూర్య భాస్కరరావు,మూది నారాయణ స్వామి,దాకారపు కృష్ణ,జ్యోతుల పెదబాబు,తమరాల సత్యనారాయణ, సూతి అప్పలరాజు,కొమ్ముల కన్నబాబు,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా నియోజకవర్గ ఐటీడీపీ చాంపియన్ ఉంగరాల గణేష్ జన్మదిన వేడుకలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి కాకినాడ జిల్లా జగ్గంపేట మే18: జగ్గంపేట నియోజకవర్గం ఐ టి డి పి ఛాంపియన్ ఉంగరాల గణేష్ జన్మదిన వేడుకలు జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో జ్యోతుల నెహ్రూ స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సతీమణి జగ్గంపేట రూరల్ బ్యాంక్ మాజీ చైర్మన్ జ్యోతుల మణి గణేష్ కు ఆశీస్సుల నుంచి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి గణేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా మణిమ్మ గారి ఆశీస్సులు, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్న ఆశీస్సులు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల టిడిపి అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ, జగ్గంపేట మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రేఖ బుల్లి రాజు, గోకవరం మండల ఐటీడీపీ ఛాంపియన్ బత్తుల శ్రీనివాస సారంగదరుడు (ఎస్ బాబు) పిల్ల అర్జున సారధి (చంటిబాబు) మంగరాతు చందుతదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులు చిన్నపిల్లలువేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి: మండల వైద్య అధికారిని డాక్టర్ మంగా దేవి



అయినవిల్లి మే18 ప్రజాపాలన ప్రతినిధి :అయినవిల్లి మండలం,లో రోజురోజుకీ ఎండ తీవ్రత పెరుగుతున్నందున ముఖ్యంగా 65 ఏళు దాటిన వాళ్లు చిన్న పిల్లలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం వైద్య అధికారి డాక్టర్ మంగా దేవి మీడియా ముఖంగా గురువారం తెలియజేశారు. హాస్పటల్ తనిఖీకి వెళ్లిన రిపోర్టర్ వినయ్ తో ఎండలను ఉద్దేశించి ప్రస్తుతం మీరు ఏ విధంగా మండల ప్రజలకు సందేశం ఇస్తున్నారని అడగగా ,ఈ సందర్భంలో డాక్టర్ మంగాదేవి మాట్లాడుతూ... ఎండలు తీవ్రత వల్ల బయటికి తప్పనిసరి వెళ్లాల్సి ఉంటే ముఖ్యంగా తెల్లటి కాటన్ దుస్తులు, గొడుగు, క్యాప్ వంటివి ధరించాలని అలాగే ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు శారీరక శ్రమను కలిగించే పనులు తగ్గించుకోవాలని, అలాగే ప్రతి గ్రామంలోనూ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు అందుబాటులో ఉంటారని గురువారం ఆమె ప్రజాపాలన జాతీయ తెలుగు దినపత్రిక ఆన్ లైన్ రిపోర్టర్ కు ఈ వివరాలు తెలిపారు. అయితే రిపోర్టర్ వినయ్ గురువారం హాస్పిటల్ లో వైద్య పొందుతున్న కొందరిని ఆసుపత్రి వైద్య సేవలు ఎలా ఉన్నాయని వివరణ అడగగా సంతృప్తికరంగా ఉన్నాయని, తెలిపారు. ఈ సందర్భంగా హాస్పటల్ వైద్య అధికారి మంగాదేవి సేవలు అభినందనీయమని పలువురు మంగాదేవిని ప్రశంసించారు.

## చలివేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు




నందిగామ మే 18 ప్రజాపాలన ప్రతినిధి పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లలో కస్తాల మరియమ్మ చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5 చలివేంద్రా లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గురువారం ప్రారంభించారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఎండ లు పెరిగి అధిక ఉష్ణోగ్రతలతో ప్రయాణికులు, బాట సారులు త్రాగు నీరు లేక ఇబ్బంది పడుతున్నారని గ్ర హించి తమ మాతృమూర్తి మరియమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వేసవి దృష్ట్యా ప్రజల దాహార్తి తీర్చడం కోసం ఇతర ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థలను అభినందిస్తున్నట్లు చె ప్పారు. నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్, టి టిడి కళ్యాణ మండపం, లక్ష్మీ ప్రసన్న థియేటర్, రామ న్నపేట బస్టాండ్ సెంటర్, పాత బస్టాండ్ లాంటి ప్రధాన కూడళ్లలో ఐదు చలివేంద్రాలను ఏర్పాటు చేశామ న్నారు. గత కొద్ది రోజులుగా అధిక ఉష్ణోగ్రతలు న మోదవుతున్న దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటించా లని, అవసరమైతేనే బయటకు రావాలని, గర్భిణీలు- చిన్న పిల్లలు -వృద్దులు ఎండలో తిరగొద్దని, వడదెబ్బ తగలకుండా తరచుగా నీరు, మజ్జిగ తాగటం వంటి జాగ్రత్తలు పాటించాలన్నారుఈ కార్యక్రమంలో మార్కె ట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, మున్సిపల్ క మిషనర్ డాక్టర్ జయరాం, ఎంపీపీ అరిగెల సుందర మ్మ, ఏఈ ఫణి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు దొం తిరెడ్డి దేవేందర్ రెడ్డి, కౌన్సిల్ మరియు కోఆప్షన్ స భ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ మే 18 ప్రజా పాలన ప్రతినిధి: దివ్యాంగు లకు ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో ఆమె కార్యాలయంలో ప్రారంభించారు చందర్లపాడు మండలం కొత్త కంచల గ్రామానికి చెందిన కొమ్ముకూరు బిక్షాలు తోటరావు లపాడు గ్రామానికి చెందిన దంతమాల మంగయ్య ది వ్యాంగులకు తెదేపా నేతలతో కలిసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క పేద వాని యోగక్షేమాలను కాంక్షించే పార్టీ తెలుగుదేశం పా ర్టీ అన్నారు కొమ్ముకూరు బిక్షాలు దంతమాల మం గయ్యలు సౌమ్యకి ధన్యవాదములు తెలియజేశారు

## 30లక్షల రూపాయలతో నూతన బ్రిడ్జి నిర్మాణం: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట మే 18 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం చెరువు బజార్ ఆంజనేయ స్వామి గుడి సమీపంలో 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 30 లక్షల రూపా యలతో ఊరచెరువును అనుకొని ఉన్న అలుగుపై నిర్మించనున్న నూతన బ్రిజి నిర్మాణ పనులకు బుధ వారం రాత్రి రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ శా సనసభ సభ్యులు సామినేని ఉదయభాను శంకు స్థా పన చేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి లో భాగంగా స్థానిక 13,15 వార్డు ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేందుకు ఈ బ్రి డ్జి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గతంలో ఈ బ్రిడ్జి 2 మీటర్లు వెడల్పు మాత్రమే ఉనందున్న 13,15వార్డు ప్రజలు వాహనాల రాకపోకలకు అనువుగా లేకపోవ డం వల్ల తీవ్ర ఇబ్బందులు పడేవారు అని స్థానికుల అభ్యర్థన మేరకు 30మీటర్లు పొడవు,6మీటర్లు వెడ లుపు తో విశాలమైన బ్రిజిని నిర్మాణం చేపట్టడం జరు గుతుందని తెలిపారు. ఈ నిర్మాణ పనులు 2నెలలో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,వై స్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,వార్డు కౌన్సిలర్లు,వార్డు నాయకులు,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్
BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 19, మే 2023

# ప్రజాభిప్రాయం-సామ్రాజ్యవాదం

ప్రస్తుతం రష్యా పట్ల దూకుడుగా వ్యవహరించడంతో అమెరికన్ సామ్రాజ్యవాద ఆధిపత్యమే ప్రమాదంలో పడుతోంది. ప్రపంచం మొత్తాన్ని తన పెత్తనం కిందకు తెచ్చుకోవాలనే దాని దురాశే ఇందుకు కారణం. అమెరికా ఆధిపత్యం దెబ్బ తింటోంది గనుక సామ్రాజ్యవాదానికి అసలు ఆ దురాశే లేదనుకోవడం, దాని ప్రమాదాన్ని గుర్తించకపోవడం వలన నష్టం జరుగుతుంది. ఈ విషయాన్ని మూడో ప్రపంచ దేశాల ప్రజలు సరిగ్గానే గుర్తించారు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి చెందిన ఒకానొక సంస్థ ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని సర్వే చేసి విడుదల చేసిన నివేదికలో వెల్లడైన విషయాలను 'న్యూయార్క్ టైమ్స్' న్యూస్ సర్వీస్ ప్రచురించింది. "అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య వ్యవస్థలు ఉండే" తూర్పు ఆసియా, యూరప్ దేశాలతోబాటు అమెరికాలో ప్రజల సెంటిమెంటు ఉక్రెయిన్ యుద్ధం విషయంలో రష్యా, చైనాలకు వ్యతిరేకంగాను, అమెరికాకు అనుకూలంగాను అంతకంతకూ బలపడుతున్నట్టు సదరు సర్వేలో వెల్లడైంది. అదే సమయంలో తక్కిన దేశాలలో ప్రజాభిప్రాయం దీనికి పూర్తి విరుద్ధంగా ఉన్నట్టు ఆ సర్వే వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధానికి ముందు ఒక దశాబ్దం నుంచీ యూరప్, ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని అనేక దేశాలలో ప్రజాభిప్రాయం రష్యాకు అనుకూలంగా మారుతూ వచ్చింది. అదే సమయంలో పశ్చిమ (సామ్రాజ్యవాద) దేశాలలో మరింత వ్యతిరేకంగా ఉంటూ వచ్చింది. ఉక్రెయిన్ యుద్ధం వలన ప్రజాభిప్రాయంలో కొత్తగా కలిగిన మార్పు ప్రత్యేకంగా ఏదీ లేదు. చైనా పట్ల ప్రజాభిప్రాయం విషయంలో కూడా ఇదే పరిస్థితి ఉంది. ఇలా ప్రపంచంలోని రెండు భాగాలలోని ప్రజల సానుభూతి చెరోవైపూ ఎందుకు చీలిపోయి వుందనే దానికి చెప్తున్న కారణం మాత్రం చాలా పేలవంగా ఉంది. సంపన్న పశ్చిమ దేశాల్లోని అభివృద్ధి చెందిన సమాజాలలో 'ప్రజాతంత్ర, ఉదారవాద భావాలు' కలిగివున్న పాలన ఉందని, మూడో ప్రపంచ దేశాలు 'ప్రజలను అణచివేసే నియంతృత్వ ప్రభుత్వాల' పాలనలో ఉన్నాయని, ఈ రెండు తరహాల ప్రభుత్వాల దృక్పథాలలోనే పూర్తి తేడా ఉందని ఆ నివేదిక పేర్కొంది. అంతేగాక, అవి పాటించే 'మౌలిక విలువలలోనే' పూర్తి తేడా ఉందని చెప్పింది. మూడో ప్రపంచ దేశాల ప్రజలు ప్రజాస్వామ్యం, పౌరహక్కులు, లౌకిక విధానం తదితర విలువల ప్రాధాన్యతను గుర్తించలేరని, అందుచేతనే వారంతా రష్యా, చైనా లను బలపరుస్తున్నారని ఆ నివేదిక తెలిపింది. ఈ నిర్ధారణను ప్రాతిపదికగా చేసుకుంటే టర్కీ, ఇండియా వంటి "ఔదార్యం లోపించిన" దేశాలను దూరంగా పెట్టే బదులు, వాటిని తనవైపు ఆకట్టుకునే విధంగా అమెరికా విదేశాంగ విధానం ఉండాలని ఆ నివేదిక సూచించింది. ఈ సూచన సారాంశం బట్టి టర్కీ, ఇండియా వంటి దేశాలలోని ప్రభుత్వాలు పశ్చిమ దేశాల విలువలకు భిన్నమైన విలువలను అనుసరిస్తాయని, అంతేగాక, ఆ ప్రభుత్వాలు తమ తమ దేశాల ప్రజానీకపు మనోభావాలకు అనుగుణంగా నడుస్తాయని అనుకోవాల్సి వుంటుంది. అయితే, ఈ దేశాల ప్రభుత్వాలను అమెరికా ఏనాడూ దూరంగా ఉంచినది లేదు. అంతేకాదు, ఈ మూడో ప్రపంచ దేశాలలోని ప్రజలు తమ మనోభావాలను ప్రతిబింబించే ప్రభుత్వాలను ఎప్పుడైనా ఎన్నుకుంటే, ఆ ప్రభుత్వాలను కూలదోయడానికి అమెరికా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రతీసారీ ప్రయత్నిస్తూనే వచ్చింది. మనకు వెంటనే గుర్తుకొచ్చే కొన్ని సందర్భాలు–గ్వాటెమాలా (ఆర్బెంజ్ ప్రభుత్వం), ఇరాన్ (మొస్సాద్ ప్రభుత్వం) ఇండోనేషియా (సుకర్నో), చిలీ (అలెండీ ), బ్రెజిల్ (గౌలార్ట్), కాంగో (లుముంబా), బుర్కినా ఫాసో (సంకరా). అంతేకాదు, తమ తమ దేశాలలో జాతీయ విముక్తి పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న ప్రజాదరణ కలిగిన నాయకులను హత్యగావించడానికి కుట్రలు పన్నిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఎడ్వర్డో మాండ్లేన్, అమిల్కర్ కాబ్రాల్ వంటి నేతలు ఆ విధంగానే హత్యలకు గురయ్యారు. ఈ వాస్తవాలతో సంబంధం లేని విశ్లేషణను ఆ సర్వే నివేదిక ప్రకటించింది. మూడవ ప్రపంచ దేశాల ప్రజానీకానికి పశ్చిమ దేశాల ప్రభుత్వాల పట్ల వ్యతిరేకత ఉండడానికి కారణం ఏమిటన్న ప్రశ్నను ఈ విశ్లేషణ పూర్తిగా విస్మరించింది. ఉక్రెయిన్ యుద్ధం విషయంతో సహా మొత్తంగానే పశ్చిమ దేశాల ప్రభుత్వాల పట్ల మూడవ ప్రపంచ దేశాల ప్రజలలో వ్యతిరేకత ఉండడానికి కారణం ఆ దేశాల ప్రజలు పశ్చిమ దేశాల సామ్రాజ్యవాద దోపిడీకి ప్రత్యక్షంగా గురౌతూ వుండడమే. ఆ అనుభవాలే వారిలో ఆ వ్యతిరేకతకు కారణమయ్యాయి. ఆ కారణంగానే ఆ దేశాలలోని ప్రభుత్వాలు సైతం, అవెంత నియంతృత్వ లక్షణాలతో ఉన్నప్పటికీ, అవి అమెరికాకు ఎంత సానుకూలమైన వైఖరిని తీసుకుంటున్నప్పటికీ, ఉక్రెయిన్ యుద్ధం విషయంలో రష్యా పట్ల సానుభూతి ప్రకటించవలసి వస్తోంది. అదే పశ్చిమ సామ్రాజ్యవాద దేశాలలోనైతే, కార్పొరేట్‌ల పెత్తనంలో నడిచే మీడియా నిరంతరం సాగించే ప్రచార హోరు కారణంగా అక్కడి ప్రజానీకం సామ్రాజ్యవాదం తీసుకున్న వైఖరిని సమర్థించే విధంగా ప్రభావితం చేయబడుతున్నారు. కాని ఆ ప్రజల వాస్తవ జీవితానుభవాల కారణంగా వారి అభిప్రాయాలు కూడా మారుతున్నాయి. ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోయిన కారణంగా జీవన ప్రమాణాలు దిగజారిపోయి నానా యాతనలూ పడుతున్న యూరోపియన్ కార్మికవర్గం ఆ ద్రవ్యోల్బణానికి కారణం ఉక్రెయిన్ యుద్ధమే అంటూ విమర్శిస్తున్నారు. ఆ యుద్ధం ఇంతకాలం పాటు సుదీర్ఘంగా కొనసాగడానికి కారణం తమ ప్రభుత్వాలు అనుసరించిన వైఖరే కారణమంటూ నిందిస్తున్నారు. అయితే, ఇక్కడ ముఖ్యంగా గమనించవలసిన విషయం ఒకటుంది. పశ్చిమ దేశాల్లోని రాజకీయ పార్టీలు దాదాపు అన్నీ గుండుగుత్తగా అమెరికన్ ప్రభుత్వ వైఖరిని సమర్ధిస్తున్నాయి. రష్యా నుండి జర్మనీకి భవిష్యత్తులో సహజ వాయువు సరఫరా జరగకుండా ఉండేందుకు ఆ ఇరు దేశాలనూ కలిపే నార్డ్ స్ట్రీమ్ గ్యాస్ పైప్‌లైన్ ను పేల్చివేయడం వెనుక అమెరికన్ ప్రభుత్వ కుట్ర ఉంది. ఈ వాస్తవాన్ని అమెరికన్ సెనేటర్ సైమొర్ హెర్ష్ స్వయంగా బైట పెట్టాడు. కాని అది ఏవిధమైన కలకలానికీ దారి తీయనేలేదు. ఆ వార్తను అమెరికన్ మీడియాలోనే గాక యూరోపియన్ మీడియాలో సైతం పొక్కనివ్వకుండా తొక్కిపెట్టారు. అక్కడి రాజకీయ పార్టీల వైఖరికి ఈ ఉదంతం ఒక మచ్చుతునక. తాము శ్రామికవర్గ ప్రజానీకపు ప్రతినిధులుగా వ్యవహరిస్తామని చెప్పుకునే పార్టీలు, ఆ కార్మిక వర్గపు మద్దతును గణనీయంగా పొందగలుగుతున్న పార్టీలు సైతం ప్రజల ప్రయోజనాలను ఈ విధంగా పూర్తిగా విస్మరించి వ్యవహరించడం మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభపు కాలాన్ని గుర్తుకు తెస్తోంది. రెండవ ఇంటర్నేషనల్ లోని పార్టీలు (సోషల్ డెమాక్రటిక్ పార్టీలు) తమ తమ దేశాలలోని బూర్జువావర్గం చేస్తున్న యుద్ధ ప్రయత్నాలను పూర్తిగా సమర్ధించాయి. 1914లో యుద్ధం ఖర్చుల నిమిత్తం రుణాలను పొందడానికి సంబంధించిన నిర్ణయంపై ఓటింగ్ జరుగుతున్నప్పుడు అప్పటికి చాలా బలంగా ఉండిన జర్మన్ సోషల్ డెమాక్రటిక్ పార్టీ (ఆ పార్టీకి ఏకంగా 86 దినపత్రికలు ఉండేవి) ఆ బిల్లును బలపరిచింది. ఒకే ఒక్క సభ్యుడు కార్ల్ లీబ్క్‌నెక్ట్ మాత్రమే ఆ పార్టీ నుండి బిల్లును వ్యతిరేకించి ఓటు చేశాడు. అతడే ఆ తర్వాత కాలంలో జర్మన్ కమ్యూనిస్ట్ పార్టీని స్థాపించాడు. అనంతరకాలంలో రోజా లక్సెంబర్గ్ తోబాటు అమరుడయ్యాడు.

# పాలక వర్గాలను భయపెడుతున్న కమ్యూనిజం !

ఇటీవలి కాలంలో అనేక నగరాలలో పురోగామి శక్తులు మేయర్లుగా ఎన్నిక అవుతున్నారు. వారంతా ప్రజా ఉద్యమాలలో పని చేసి ప్రజాదరణ పొందిన వారే. చికాగోలో గతంలో అధికారంలో ఉన్న వారు అనుసరించిన విధానాల ఫలితంగా ధనికులకు మెరుగైన వసతులు, కార్మికులకు దుర్భర పరిస్థితులు, అవినీతి, అక్రమాలు, నేరాలతో జనం విసిగిపోయారు. కేంద్రం, రాష్ట్రాల నుంచి నిధులను రాబట్టి నగర జీవనాన్ని మెరుగు పరచాలన్న ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబంగా ఎన్నికల్లో పురోగామి శక్తులు నెగ్గారు. నగరంలోని 50 వార్డులకు గాను జాన్సన్ మద్దతుదారులు 29 మంది గెలిచారు. కమ్యూనిజం గురించి ఎవరెన్ని తప్పుడు ప్రచారాలు, విద్వేషాన్ని రెచ్చగొట్టినా జన జీవితాలు దుర్భరం అవుతున్నపుడు ప్రత్యామ్నాయాల గురించి జనం ఆలోచిస్తారు. అమెరికాలో, ఐరోపాలో, ఇతర చోట్ల ఇప్పుడు జరుగుతోంది అదే. గతంలో కమ్యూనిజం వైఫల్యం గురించి చర్చకు తెరతీస్తే సోషలిజం అంతరించింది అని చెప్పిన చోట జనం పెట్టుబడిదారీ విధాన వైఫల్యం గురించి ఆలోచించటం మొదలు పెట్టారు. 175 ఏళ్ల నుంచి 'కమ్యూనిస్టు ప్రణాళిక' దోపిడీ వర్గాన్ని భయకంపితం గావిస్తుంటే ఇప్పుడు పెట్టుబడిదారీ విధాన వైఫల్యంపై చర్చ కూడా దానికి తోడైంది. దాన్ని పక్కదారి పట్టించేందుకే మేము కూడా మీ గురించి ఆలోచిస్తున్నామని కార్మిక వర్గానికి చెప్పేందుకు భిన్నత్వం, న్యాయం లేదా ధర్మం, అంతర్గ్రహణం (డిఇఐ) భావనలను ముందుకు తెస్తున్నారు. అమెరికా లోని అనేక నగరాల్లో తమకు సరైనదారి చూపేది పురోగామి శక్తులే అనే భావం బలపడుతోంది. మూడో పెద్ద నగరమైన చికాగో లో మితవాదులను పక్కకు పెట్టి పురోగామి వాదులను నగర పాలక సంస్థకు ఎన్నుకోవటం దాన్నే సూచిస్తోంది. అమెరికాలో న్యూయార్క్, లాస్ ఏంజల్స్ తరువాత మూడో పెద్ద నగరమైన చికాగో మేయర్‌గా పురోగామివాది బ్రాండన్ జాన్సన్ ఏప్రిల్ నాలుగవ తేదీన ఎన్నికయ్యాడు. చికాగో టీచర్స్ యూనియన్, కార్మిక నేతగా పని చేస్తున్నారు. మే పదిహేనవ తేదీన ప్రమాణ స్వీకారం చేశాడు. యాభై మంది కౌన్సిలర్లలో నగర చరిత్రలో పురోగామి వాదులు ఎక్కువగా ఎన్నికైన సందర్భమిదే.



నిబంధనల ప్రకారం నగర పోలీసు కమిషనర్ పదవికి నగరం లోని 22 పోలీసు డివిజన్ల నుంచి వివిధ సామాజిక తరగతుల సమూహాల నుంచి ఎన్నికైన 60 మంది కమిటీ ముగ్గురు అధికారుల పేర్లను ఎంపిక చేసి సిఫార్సు చేస్తే వారిలో ఒకరిని మేయర్ ఎంపిక చేస్తారు. పోలీసు విభాగాన్ని కూడా ప్రజాస్వామ్య పద్ధతుల్లో పని చేసేట్లు చూస్తున్నారు. వచ్చే ఏడాది పాఠశాలల కమిటీలను కూడా ఎన్నికల ద్వారా నింపుతారు. ప్రజా ఉద్యమాల ప్రభావం, ప్రజానుకూల రాజకీయాలు, ఎన్నికల పట్ల పౌరుల ఉత్సాహంతో చికాగో నగరం మరింత ప్రజాస్వామిక వాతావరణంలో పురోగమించనుంది. ఇటీవలి కాలంలో అనేక నగరాలలో పురోగామి శక్తులు మేయర్లుగా ఎన్నిక అవుతున్నారు. వారంతా ప్రజా ఉద్యమాలలో పని చేసి ప్రజాదరణ పొందిన వారే. చికాగోలో గతంలో అధికారంలో ఉన్న వారు అనుసరించిన విధానాల ఫలితంగా ధనికులకు మెరుగైన వసతులు, కార్మికులకు దుర్భర పరిస్థితులు, అవినీతి, అక్రమాలు, నేరాలతో జనం విసిగిపోయారు. కేంద్రం, రాష్ట్రాల నుంచి నిధులను రాబట్టి నగర జీవనాన్ని మెరుగు పరచాలన్న ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబంగా ఎన్నికల్లో పురోగామి శక్తులు నెగ్గారు. నగరంలోని 50 వార్డులకు గాను జాన్సన్ మద్దతుదారులు 29 మంది గెలిచారు. ఆఫ్రికన్–అమెరికన్ ఓటర్లలో 80 శాతం, తెల్లవారిలో 39, లాటినోలలో 49 శాతం మంది వారికి ఓటు వేశారు. ఇటీవలి కాలంలో ఆసియన్–అమెరికన్ జనాభా కూడా పెరుగుతోంది. ఎన్నికైన వారిలో ఆరుగురు డెమోక్రటిక్ సోషలిస్టులు కూడా ఉన్నారు. వారి నేత బెర్నీ శాండర్స్ రెండు సార్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు. ఏప్రిల్ 23వ తేదీన ఐరోపా దేశమైన ఆస్ట్రియాలోని సాల్జ్‌బర్గ్ రాష్ట్ర ఎన్నికల్లో కమ్యూనిస్టులు (కెపిఓ) 11.7 శాతం ఓట్లు సంపాదించారు. ఐదు సంవత్సరాల క్రితం వారికి వచ్చిన ఓట్లు కేవలం 0.4 శాతమే. మితవాదానికి కేంద్రంగా ఉన్న ఇక్కడ ఇన్ని ఓట్లు రావటం పరిశీలకులను ఆశ్చర్యపరిచింది. కెపిఓ ప్లస్ పేరుతో స్వతంత్రులను కూడా కలుపుకొని ఒక మ్యూజియంలో గైడ్‌గా పని చేస్తున్న 34 సంవత్సరాల కె మైఖేల్ డంకల్ అనే కార్మికుడి నేతృత్వంలో పార్టీ పోటీ చేసింది. మొదటి స్థానంలో ఉన్న పార్టీకి 30, రెండో స్థానంలో ఉన్న పార్టీకి 25 శాతం చొప్పున వచ్చాయి. డంకల్ గతంలో గ్రీన్స్ పార్టీలో పని చేశాడు. వర్గ రాజకీయాలను అనుసరించటం లేదని, పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం కూడా లేదని 2017లో రాజీనామా చేసి కమ్యూనిస్టులతో కలిశాడు. తరువాత 2019లో స్లాజ్‌బర్గ్ నగర ఎన్నికల్లో కౌన్సిలర్‌గా గెలిచాడు. కమ్యూనిస్టు పార్టీ ఓట్లు అంతకు ముందున్న 1.19 నుంచి 21.5 శాతానికి పెరిగాయి. వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో ఆస్ట్రియాలో నాలుగో పెద్ద నగరమైన ఈ నగర మేయర్‌గా ఒక కమ్యూనిస్టు ఉండబోతున్నట్లు విశ్లేషణలు వెలువడ్డాయి. దేశమంతటా పార్టీ ఓటింగ్ 2019లో ఒకటి నుంచి ఏడు శాతానికి పెరగ్గా 1959 తరువాత 2024 ఎన్నికల్లో తొలిసారిగా పార్లమెంటులో కూడా ప్రాతినిధ్యం లభించే అవకాశం ఉంది. ఇళ్ల సమస్య, అద్దెలు, ఇంధన ధరల పెరుగుదల వంటి రోజువారీ కార్మికుల సమస్యల మీద కేంద్రీకరించి పార్టీ ప్రజల అభిమానం పొందింది. అధికార కూటమి జనం నుంచి దూరమైంది. 2021లో జరిగిన ఎన్నికల్లో దేశంలో రెండో పెద్ద నగరమైన గ్రాజ్ మేయర్‌గా కమ్యూనిస్టు ఎన్నికయ్యాడు. గ్రీనుల్లో జరిగిన విశ్వవిద్యాలయాల విద్యార్థి సంఘం ఎన్నికల్లో వామపక్ష భావజాలం కలిగిన వారు 35 శాతం ఓట్లు తెచ్చుకున్నారు. వరుసగా రెండవ ఏడాది ఈ ఆదరణ లభించింది. ఈ వీధులు ఎవరివి? మావే, ఈ భూములు ఎవరికి, స్థానికులం మావే, వేరే వారికి అప్పగించటాన్ని అంగీకరించం అంటూ అమెరికా లోని మినియా పోలీస్‌లో జరిపిన ప్రదర్శనల్లో స్థానికులు కమ్యూనిస్టు, సోషలిస్టు పతాకాలను చేబూని నినదించారు. పురోగామి శక్తులు ఎన్నికల పోరాటాలతో పాటు ప్రజా ఉద్యమాల్లోనూ ముందుంటున్నారు. లాటిన్ అమెరికాలో రాగల ముప్పును గురించి కూడా హెచ్చరిస్తున్నారు. తమ దేశ ప్రజాస్వామ్య భవిష్యత్ ప్రమాదంలో పడిందని చిలీ కమ్యూనిస్టు పార్టీ హెచ్చరించింది. దేశ నూతన రాజ్యాంగ రచనకు ఏర్పాటు చేసిన 50 మంది సభ్యుల సభకు మే ఏడవ తేదీన జరిగిన ఎన్నికల్లో మితవాద, తీవ్రవాదుల పార్టీలకు చెందిన వారు 33 మంది ఎన్నిక కావటాన్ని కమ్యూనిస్టు పార్టీ ఉటంకించింది. ఆ ఎన్నికల్లో రెండు స్థానాలను పొందిన పార్టీకి ఎనిమిది శాతం ఓట్లు వచ్చాయి. అక్కడి నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ విధిగా ఓటు వేయాల్సి ఉంది. పోలైన ఓట్లలో 21 శాతం చెల్లనివిగా ప్రకటించారు. ఇవన్నీ కూడా వామపక్ష శక్తులుగా చెప్పుకొనే వారివేనని, వారంతా వామపక్షాలకు ఓట్లు వేసి ఉంటే ఫలితాలు వేరుగా వచ్చి ఉండేవని కమ్యూనిస్టు పార్టీ చిలీ అధ్యక్షుడు గులిరెమో టెలియర్ అన్నారు. నూతన రాజ్యాంగ రచనకు ఎంతో గట్టి పోరాటం చేయాల్సి ఉంటుందని అన్నారు. కార్పొరేట్ శక్తులు రంగంలోకి దిగి పెద్ద ఎత్తున కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం చేసినప్పటికీ దేశంలో ఓట్ల రీత్యా మూడవ స్థానంలో పార్టీ నిలిచిందని చెప్పారు. 2021 ఎన్నికల్లో గెలిచిన వామపక్ష గాబ్రియెల్ బోరిక్ ప్రభుత్వానికి తాజా పరిణామంతో ఎలాంటి ముప్పు లేనప్పటికీ కీలకమైన రాజ్యాంగ రచనకు ఓటర్లు మితవాద శక్తుల వైపు మొగ్గు చూపటం గమనించాల్సిన అంశం. మొత్తం లాటిన్ అమెరికా, ప్రపంచంలోని కమ్యూనిస్టు, వామపక్ష శక్తులు చిలీ పరిణామాల నుంచి గుణపాఠాలను నేర్చుకోవాల్సి ఉంటుంది.

# మహత్తర పోరాటాన్ని 'మతదృష్టి'కి కుదిస్తారా?!

మతం పేరిట ప్రజలను రెచ్చగొట్టి ఓట్లు రాబట్టుకోవాలని చూస్తున్న హిందూ మతోన్మాద శక్తులు వీర తెలంగాణ రైతాంగ పోరాటాన్ని ముస్లిం వ్యతిరేక పోరాటంగా వక్రీకరించడం ఎన్నో రోజులుగా మనం చూస్తున్నాం. ఇప్పుడు ఆ మహత్తర పోరాటాన్ని ముస్లిం వ్యతిరేక పోరాటం అని నిర్ధారించే ప్రయత్నం జరుగుతున్నదని డానీ వ్యాసం నిరూపిస్తున్నది. తన వాదనకోసం కామ్రేడ్ దేవులపల్లి వేంకటేశ్వరరావు (డీవీ) రచనల నుంచి తనకు కావలసిన వాక్యాలు మాత్రమే తీసుకుని, సందర్భం నుంచి విడదీసి, తనకు కావలసిన అర్థంలో డానీ ఉదహరించారు. దేవులపల్లికి లేని అభిప్రాయాలు అంటగట్టారు. దేశంలో ఎన్నో హిందూ రాజుల సంస్థానాలుండగా, ఒక్క తెలంగాణలోనే సాయుధ పోరాటం జరిగిందని అంటూ, డానీ తాను ఏర్పరచుకున్న పాక్షిక దృష్టితో, 'తెలంగాణ సంస్థానంలో రాజు ముస్లిం (నిజాం) కాబట్టి, ముస్లిం వ్యతిరేకతతోనే ఈ పోరాటం కొనసాగించారు' అనే నిర్ణయానికి వచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి తెలంగాణ సాయుధ పోరాటం లక్ష్యాల గురించి తన పార్టీ అవగాహన మేరకు కొన్ని విషయాలు చెప్పారు కానీ కొన్ని ముఖ్యమైన అంశాలను దాటవేశారు. అది మత ప్రాతిపదికన దేశ విభజన జరుగుతున్న సమయం. ముస్లిం వ్యతిరేకత ప్రబలంగా ప్రచారం జరుగుతున్న సమయం. 1940ల నుంచి జరుగుతున్న ఫ్యూడల్ వ్యతిరేక ఉద్యమంలో 1947 తర్వాత ఈ రాజ్యం భారత్‌లో విలీనం కావాలనే కోరికతో నిజాం వ్యతిరేకతతో మాత్రమే ఉద్యమంలో చేరినవారు కూడా ఉన్నారు. భూ పంపకంలో మొదటగా నిజాముకు అండగా ఉండే ముస్లిం భూస్వాముల, జాగీర్దారుల భూములను పంచాలనే డిమాండుతో పార్టీలో నిజాం వ్యతిరేక భూస్వామ్య వర్గానికి నాయకత్వం వహించే మితవాదులు ముందుకు వచ్చారు. నిజాముకు వ్యతిరేకంగా కొందరు హిందూ భూస్వాములు సాయుధ పోరాటంలో పాల్గొంటున్నారు కనుక వారి భూములు పంచకూడదనే వాదం కూడా వచ్చింది. భూములు కోరుకుంటున్న ప్రజలలో ఈ భేదమేమీ లేదు. సాయుధ పోరాటంలో ఫ్యూడల్ భూస్వామ్య వ్యతిరేక, వ్యవసాయ విప్లవ స్వభావాన్ని గుర్తించక, కేవలం నిజాం (ముస్లిం) వ్యతిరేక ధోరణి మాత్రమే చూసిన వర్గం ఈ ధోరణి ప్రదర్శించింది. రావి నారాయణరెడ్డి పార్టీలో ఆ మితవాద ఆలోచనా ధోరణికి నాయకత్వం వహించేవారు. ఈ వర్గం నాయకత్వం వహిస్తున్న భువనగిరి ప్రాంతంలో భూ పంపకం సరిగా అమలు జరగలేదు కూడా. విప్లవోద్యమంలోని ఈ అంతర్గత పరిస్థితిని వివరించేందుకు తెలంగాణ ప్రజల సాయుధ పోరాట చరిత్రలో కామ్రేడ్ డీవీ అనేక విషయాలు ఉదహరించారు. ఆ వ్యాఖ్యానాల సారాంశం, తెలంగాణా ప్రజల సాయుధ పోరాటానికి ఫ్యూడల్ భూస్వామ్య వ్యతిరేక, వ్యవసాయ విప్లవ స్వభావం ఉందని, అది కేవలం ముస్లిం రాజుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం మాత్రమే కాదని. డానీ సరిగ్గా ఈ విషయాన్నే వక్రీకరించి ఆ పోరాటాన్ని ముస్లిం వ్యతిరేక పోరాటంగా చూపిస్తున్నారు. నిజాం పరిపాలనలో ఇరు మతాలలోని ధనిక వర్గాలు సౌఖ్యంగా జీవిస్తే ఇరు మతాల సామాన్య ప్రజలు కష్టాలు అనుభవించారన్న వాస్తవం ఈయనకు తెలియనిదా! నిజాం రాజు సామాన్య ముస్లిం ప్రజలకు ఏమీ ఒరగపెట్టలేదు గాని 'అనల్ మాలిక్' (నిజాం రాజ్యంలో ముస్లిములందరూ రాజులే) తరహా నినాదాలతో సామాన్య ముస్లిములను తన వైపు తిప్పుకోవడానికి ప్రయత్నించాడు. అలాగే రజాకార్ల బూచీని చూపించి హిందూ భూస్వాములు హిందువులను తమ వెంట కూడగట్టుకోవడానికి, తమ దోపిడిని ప్రశ్నించకుండా చేయటానికి ప్రయత్నించారు. వీరిలో చాలా మంది చివరివరకూ నిజాం రాజరికాన్ని సమర్థించినవారే. అలాగే రజాకారులతో కలిసి పని చేసిన నిజాం అనుకూల హిందూ భూస్వాములు చాలామంది ఉన్నారు. నిజాం రాజ్యం ఇక కూలిపోక తప్పదని నిర్ధారణ జరిగిన తరువాతనే వారిలో కొందరు కాంగ్రెసులోను, కొందరు ప్రజలతో నామమాత్రంగాను నిలిచారు. ఈ పరిణామం కూడా మత ప్రాతిపదికన జరగలేదు. దేశంలో వందల సంస్థానాలుండగా ఒక్క తెలంగాణలోనే సాయుధ పోరాటం జరిగినట్టు, దేశంలోని మిగతా సంస్థానాలలో రాజులు హిందువులు కాబట్టి అలాంటి పోరాటాలు లేవన్నట్టు డానీ రాశారు. మిగతా పోరాటాలను ఉద్దేశపూర్వకంగా విస్మరించారు. మిగతా సంస్థానాల్లో విప్లవ రైతాంగ పోరాటాలు సాయుధ పోరాట స్థాయికి చేరుకోలేకపోవటానికి, ఆ స్థాయికి చేరుకున్నచోట్ల కూడా సాయుధ పోరాటం జరగకపోవటానికి ఆనాటి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ నాయకత్వానికి వ్యవసాయక విప్లవం పట్ల స్పష్టత లేకపోవడమే కారణం. కనుకనే రైతాంగ ఉద్యమాలు కొన్ని చోట్ల సాయుధ పోరాట స్థాయికి చేరుకున్నప్పటికీ మధ్యలోనే ఆపారు. ఈ ధోరణి పైచేయిగా వుండటం వల్లనే తెలంగాణ పోరాటాన్ని కూడా 1951లో ఆపివేశారు. దీనిలో మత ప్రమేయమేమీ లేదు. తమ పోరాటంలోని కొన్ని పొరపాట్ల గురించి, విప్లవం పట్ల పార్టీ అవగాహనలోను, కృషిలోను ఉన్న వైఫల్యం గురించి రాస్తూ మిగతా సంస్థానాల్లోని ప్రజల్ని సమీకరించడంలో పార్టీ విఫలమైందని డీవీ రాస్తే, 'మిగతా చోట్ల అధినేతలు హిందువులు కాబట్టి' అనే కారణాన్ని డానీ కొత్తగా కనిపెట్టారు. మత కోణమే అందుకు కారణం అని డీవీ ఎక్కడా రాయలేదు. తెలంగాణ సాయుధ పోరాటం కేవలం నిజాం వ్యతిరేక పోరాటం మాత్రమేనని, భారత యూనియన్‌లో నిజాం కలిసిపోయిన తరువాత సాయుధ పోరాటం అవసరం ఇంకెంత మాత్రం లేదని రావి నారాయణరెడ్డి ప్రభృతుల వాదన. ఈ నాయకత్వం భూమి పంపకం, వ్యవసాయ విప్లవ కార్యక్రమాన్ని ఏనాడూ తమ ప్రాంతాల్లో కచ్చితంగా అమలు జరపలేదు. సాయుధ పోరాట నాయకుడిగా కీర్తించబడుతున్న ఆయన నిజాం వ్యతిరేక పోరాటం అనే నినాదాన్ని ముందుకు తీసుకు రావటంతో రజాకార్లు పోతే తమ కష్టాలు తీరుతాయనే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడింది. దాని ఫలితంగానే యూనియన్ సైన్యం వచ్చినప్పుడు ప్రజలు 'రజాకార్లు పోయారు, ఇక సుఖపడవచ్చును' అన్న భ్రమలకు గురయ్యారు. కానీ ఆ సైన్యమే నిజాం సైన్యాలను మించి క్రూరంగా వేలాది విప్లవ ప్రజానీకం ప్రాణాలు హరించింది. ఈ హింసాకాండకు హిందూ, ముస్లిం మతాల వాళ్లిద్దరూ గురయ్యారు.

## హోమ్ గార్డుల ఐకమత్యం భేష్



పల్నాడు జిల్లా. నరసరావుపేట .మే 18 (ప్రజా పాలన ప్రతినిధి): మాచర్ల టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పేరం ఆత్మాంజనేయులు ఇటీవల 08.10.2022 న గుండెపోటు తో చనిపోవడం జరిగినది. చనిపోయిన ఆత్మాంజనేయులు కుటుంబానికి తోటి హెూమ్ గార్డులు అండగా నిలిచారు. జిల్లాలోని హెూమ్ గార్డులు అందరూ ఒక రోజు వేతనం రూ. 5,38,000 సాయం చేసారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం రూ. 5,38,000 చెక్కును జిల్లా ఎస్.పి వై. రవిశంకర్ రెడ్డి ఐపిఎస్ చేతుల మీదుగా ఆత్మాంజనేయులు భార్య పేరం తిరుపతమ్మకు అందచేశారు. సాటి హెూమ్ గార్డు కుటుంబానికి సాయం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన హెూమ్ గార్డులను జిల్లా ఎస్.పి వై. రవి శంకర్ రెడ్డి ఐపిఎస్ అభినందించారు. కార్యక్రమంలో ఆర్.ఐ వై. రవి కిరణ్ పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై మంజూరైన యంత్ర పరికరాలను అందజేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ మే 18 ప్రజాపాలన ప్రతినిధి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటుచేసిన కా ర్యక్రమంలో వైయస్సార్ యంత్ర సేవా పథకంలో భా గం గా పల్లగిరి గ్రామానికి చెందిన రైతు గ్రూపుకు స బ్సిడీపై మంజూరైన వ్యవసాయ యంత్ర పరికరాలు మరియు మహీంద్రా ట్రాక్టర్ ను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గురువారం అందజే శారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగా లం శ్రమించి పంట పండించే అన్నదాతల సంక్షేమం- అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మో హన్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.13,500/- అందజేయడమే కాకుండా ఆర్.బి.కే కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సబ్సిడీలో అందుబాటులో ఉంచడం జరిగిందని చెప్పారు.పల్ల గిరి గ్రామంలోని సాయి మారుతి సి.హెచ్.సి గ్రూప్ కు రూ.11.49 లక్షల విలువ యంత్ర పరికరాలను అం దజేయడం జరిగిందని, అందులో సబ్సిడీగా రూ.4. 39 లక్షలను ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులు విని యోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, వైస్ చై ర్మన్ నల్లమల్లి మురళి,పిల్లి జయరాజు, వ్యవసాయ అధికారి ఖాసిం మరియు మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు

## వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా స్టడీ టూర్



నరసాపురం, మే 18 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక ప్రథమశ్రేణి శాఖ గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం బాల బాలికలచే పుస్తకపఠనం, పత్రికాపఠనం చేయించారు. అనంతరం గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కె.జె.ఎస్.ఎల్ కుమారి ఆధ్వర్యంలో బాలబాలికలను స్టడీ టూర్ కార్యక్రమంలో భాగంగా స్థానిక వై.ఎన్ కళాశాలలోని హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ సెంటరును సందర్శించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ చినమిల్లి శ్రీనివాసరావు డెవలప్మెంట్ సెంటరును బాల బాలికలకు పరిచయం చేశారు. కళాశాలలో చదివిన వారు ఉన్నతమైన స్థానాలలో ఉన్నారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏపీవి అప్పారావు గ్రేడ్ వన్ లైబ్రరీయన్ కుమారిని అభినందిస్తూ సమ్మర్ క్యాంపు విద్యార్థులందరూ లిటిల్ ఏంజెల్స్ అని అభివర్ణించారు. విద్యార్థినీ విద్యార్థులు పుస్తకాలు బాగా చదవాలని మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. పర్సనాలిటీ డెవలప్మెంట్ పుస్తకాలను వారికి అందజేశారు. డిగ్రీ కాలేజ్ లైబ్రరీయన్ కోటయ్య విద్యార్థులకు లైబ్రరీని పరిచయం చేశారు. పీజీ కాలేజ్ లైబ్రరీయన్ మేడిచర్ల సుబ్రహ్మణ్యం పిల్లలకు గ్రంథాలయం యొక్క విశిష్టతను బాల బాలికలకు వివరించారు. గాంధీ స్టడీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ పివి సుబ్బారావు మహాత్మ గాంధీ రాసిన కుడి, ఎడమచేతి దస్తూరి ప్రతులను, గాంధీ చిత్రాలను, ఆయన జీవిత చరిత్రకు సంబంధించిన విశేషాలను పిల్లలకు వివరించారు. అనంతరం కళాశాలలోని మ్యూజియం, సైన్స్ లాబ్, పిరమిడ్ సెంటర్లను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సుబ్బారావు, డాక్టర్ రాజేంద్రప్రసాద్, సూర్యంబాబు, సిహెచ్ శ్రీనివాస్, జీవన్ కుమార్, తోట శ్రీనివాస్, తామర కృష్ణ, సుధీర్ మోహన్, ప్రిన్స్ ప్రవీణ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. డాక్టర్ చినమిల్లి శ్రీనివాసరావు పిల్లలకు అల్పాహారం, కూల్ డ్రింకులను అందజేశారు. చిత్రలేఖనం, మెడిటేషన్, యోగా క్లాసులు నిర్వహించారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల ఆడిట్ రిపోర్టులు తప్పనిసరి: సబ్ కలెక్టర్



నరసాపురం, మే 18 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రైవేటు విద్యాసంస్థలు తమ వార్షిక ఆడిట్ రిపోర్టులను పక్కాగా సమర్పించాలని సబ్ కలెక్టర్ ఎం. సూర్యతేజ ఆదేశించారు. గురువారం ఆయన స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయంలో ప్రైవేటు విద్యాసంస్థల వార్షిక ఆడిట్ నివేదికపై విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు వార్షిక నివేదికను ప్రభుత్వ నిబంధనల మేరకు తప్పనిసరిగా సమర్పించాలని లేనిపక్షంలో వారిపై ప్రభుత్వ పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాలల ఆదాయ వనరుల్లో 50 శాతం నిర్వహణకు, 15 శాతం సంస్థ సిబ్బందికి, 15 శాతం మెయింటినెన్స్ కు వినియోగించాల్సి ఉంటుందని ప్రతి సంవత్సరం విద్యార్థుల నుండి ఎంత ఫీజులు వసూలు చేస్తున్నారో చార్టెడ్ అకౌంటెంటుతో ఆడిట్ చేయించి పూర్తిస్థాయి నివేదికను విద్యాశాఖ అధికారికి అందజేయాలని ఆయన ఆదేశించారు. ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఫీజులు వసూలు చేయాలని ఇందుకు సంబంధించిన నోటీసులను త్వరలో అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ 2009 ప్రకారం తరగతిలో 100 సీట్లు ఉంటే పేద విద్యార్థులకు 25 సీట్లు ఇవ్వాలని దీనికి సంబంధించి ఎటువంటి ఫీజులు లేకుండా విద్యార్థులకు బోధన చేయాలని అన్నారు. దీనిపై నరసాపురం డివిజనులోని విద్యాశాఖ అధికారులందరితో సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని డివిజనులో 1,111 సీట్లు ఉండగా 829 మంది విద్యార్థులచే అప్లై చేయించడం జరిగిందని వీరందరికీ ప్రైవేట్ స్కూలులో ఎటువంటి ఫీజులు లేకుండా ప్రభుత్వమే ఉచితంగా చేర్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎక్కడైనా ప్రైవేట్ విద్యాసంస్థలు పేద విద్యార్థులను చేర్చుకోకపోతే ప్రభుత్వ పరంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. 500 మంది చదువుతున్న విద్యాసంస్థల్లో ఆటస్థలం కొరకు 30 సెంట్లు, వెయ్యి మంది చదువుతున్న విద్యాసంస్థల్లో 50 సెంట్ల స్థలాన్ని ఖచ్చితంగా కేటాయించాలని సబ్ కలెక్టర్ అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. వెంకటరమణ మాట్లాడుతూ వార్షిక ఆడిట్ నిబంధన గతం నుండి ఉందని దాన్ని పక్కాగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని సరిగా అమలు చేస్తున్నది లేనిది ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తున్నామని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థలలో దుస్తులు, పుస్తకాలు కొనాలనే నిబంధనలు లేవని అలాంటివి ఉంటే పిల్లల తల్లిదండ్రులు తమ దృష్టికి తేవాలని జిల్లా విద్యాశాఖ అధికారి అన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి: ముద్దరబోయిన



నూజివీడు, మే 18, ప్రజాపాలన ప్రతినిధి: చంద్రబాబు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ఎంతో అవసరమని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు నియోజకవర్గస్థాయిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం ముగిసిన నేపథ్యంలో ఆయన గురువారం నాడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 4 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజల పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. రాష్ట్రానికి రాజధాని ఎక్కడ ఉన్నదో... దాని పేరు ఏమిటో చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారని దుయ్యబట్టారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అనాలోచితంగా విభజించగా, నేటి వైసిపి ప్రభుత్వం రాజధానిని మూడు ముక్కలు చేసి జిల్లాల పునవ్యవస్థీకరణ పేరుతో ప్రజలను అన్ని విధాలా నష్టాలపాలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. నూజివీడు నియోజకవర్గ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా జిల్లాల పునర్విభజన చేయడం దారుణం అన్నారు. కృష్ణాజిల్లాతోనే నూజివీడు నియోజకవర్గ ప్రజల అనుబంధం పెన వేసుకుని ఉన్నదని టిడిపి ప్రభుత్వం రాగానే నూజివీడుకు పూర్వ వైభవం తీసుకువస్తామని స్పష్టం చేశారు. చిటికెలు వేసి సంవత్సరమా...? సంవత్సరంనర్రా...? పోలవరం పూర్తి చేస్తాం అని అసెంబ్లీలో పేర్కొన్న మంత్రి ఇంటిలో కూర్చున్నారని పోలవరం మాత్రం సాకారం కాలేదన్నారు. పోలవరం పూర్తి చేయాలన్నా, నిలిపివేసిన చింతలపూడి ఎత్తిపోతల పథకం చేపట్టి నూజివీడు నియోజకవర్గ ప్రాంతంలోని మెట్ట భూములను సస్యశ్యామలం చేయాలన్న అది చంద్రబాబుకే సాధ్యమని అన్నారు. నూజివీడు నియోజకవర్గ ప్రజలు తెలిపే విధంగా వారి ఆకాంక్షలను నెరవేర్చే దిశగా రానున్న ఎన్నికల్లో గెలుపొంది టిడిపి ప్రభుత్వం పరిపాలన అందిస్తుందన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నాలుగు సంవత్సరాలలో ఒక్క ఇంటినైనా నిర్మించి ఇవ్వలేదని, కనీసం 70 శాతం పనులు పూర్తి చేసుకున్న టిడ్కో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయకుండా పాడు పెట్టారని వాపోయారు. ఇదే పరిస్థితి కొనసాగితే సంబంధిత కార్యాలయాల ముట్టడికి లబ్ధిదారులతో కలిసి చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ముద్దరబోయిన హెచ్చరించారు. గ్రామాలలో అభివృద్ధి లేదు, సిగ్గు లేకుండా వైసీపీ స్టిక్కర్లు వేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. నూజివీడు నియోజకవర్గ అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే పెడచెవిన పెట్టారని ఫలితంగానే గత నాలుగు సంవత్సరాలలో నూజివీడు అభివృద్ధి కాన రాకుండా పోయిందన్నారు. రింగ్ రోడ్, ట్రిపుల్ ఐటీ మురుగునీటి సమస్య, గ్రామాలలో డ్రైనేజి సమస్య,దుర్భరమైన రోడ్లు, చెత్త పన్ను,ఇంటి పన్ను తదితర సమస్యలు పరిష్కారం కావాలంటే టిడిపి ప్రభుత్వం ఏర్పాటు కావాల్సిందే అన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మలిశెట్టి జగదీష్, ముసునూరు మండల పార్టీ అధ్యక్షులు దేవినేని దేలారామ్, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకట రెడ్డి, పట్టణ క్లస్టర్ ఇంచార్జి మండా శ్రీనివాసరావు, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ ఇబ్రహీం,రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్మాణ కార్యదర్శి గద్దె రఘుబాబు, చింతలపూడి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి శ్రీను, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జొన్నలగడ్డ శ్రీ షిరిడి సాయినాధుని 22వ వార్షికోత్సవ వేడుకలు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. మే 18 ( ప్రజాపాలన ప్రతినిధి.): జొన్నలగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరం 22వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఉదయం 5.15 నిమిషాలకు కాకడ హారతి, 6 గంటలకు అభిషేకం, 7 గంటలకు సహస్రనామార్చన అనంతరం 11 గంటల నుండి భక్తులకు, గ్రామస్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జొన్నలగడ్డ వాస్తవ్యులు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాద్ (రాము) మాట్లాడుతూ.. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా జొన్నలగడ్డ సాయిబాబా మందిర వార్షికోత్సవ వేడుకలకు తనవంతు సహాయ సహకారాలతో పాటు ప్రజలు, భక్తులందరి సహాయ సహకారాలతో ఘనంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా తమ కుటుంబానికి, బాబా వారి ఆలయానికి మంచి అనుబంధం ఉందని అన్నారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే బాబా వారి తిరునాళ్లకు స్థానిక ప్రజలతో పాటు చుట్టుపక్కల నియోజకవర్గాల నుండి కూడా ప్రజలు తండోపతండాలుగా వస్తారని తెలిపారు. ఈ ఏడాది అన్నదాన కార్యక్రమంలో 20 వేలకు పైగా భక్తులు పాల్గొని స్వామి వారి అన్నప్రసాదాలను స్వీకరించారన్నారు. భక్తులకు, ప్రజలను ఆకట్టుకునే విధంగా సాయంత్రం ఎలక్ట్రిక్ ప్రభల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు అట్టహాసంగా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సెక్రటరీ కొరిటాల శ్రీను, కమిటీ సభ్యులు కట్ల బుచ్చయ్య, ఎర్రం వెంకటేశ్వరులు, చెరుకూరి శేషయ్య, ఉప్పుటూరి అప్పారావు, వేలాది సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు



నూజివీడు, మే 17, ప్రజాపాలన ప్రతినిధి: ఆగిరిపల్లి మండలం వట్టిగుడిపాడు గ్రామానికి చెందిన తంబి బాబు (22) మద్యం మత్తులో చీరతో ఇంటిలోని ఫ్యానుకు గురువారం ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అది గమనించిన బాధితుడి తల్లి స్వర్ణలత ఇచ్చిన సమాచారం మేరకు 108 అంబులెన్స్ లో బాధితుడిని నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రధమ చికిత్స అనంతరం విజయవాడ ఆసుపత్రికి తరలిస్తున్నారు. ఎస్సై నంబూరి చంటిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అప్పు తీర్చమన్నందుకు బీర్ బాటిల్తో దాడి



నూజివీడు, మే 18, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు మండలం గొల్లపల్లి కి చెందిన బొడ్డు వేణు ఇచ్చిన 6వేల రూపాయలు అప్పు తిరిగి ఇవ్వమని అడుగగా మద్యం మత్తులో ఉన్న షేక్ నూరేళ్ల అనే వ్యక్తి బీర్ బాటిల్ తో దాడి చేయడంతో వేణుతలకు బలమైన గాయాలయ్యాయి. బాధితుడిని 108 అంబులెన్స్ లో నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. నూజివీడు రూరల్ ఎస్సై తలారి రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర సంచలనంగా మారింది.

## పీ.హెచ్.డీ గ్రహీతకు అభినందనలు



నరసాపురం, మే 18 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణంలోని వై.ఎన్ కళాశాల మేనేజుమెంటు స్టడీస్ రీసెర్చ్ సెంటరులో డాక్టర్ ఆర్ పార్థసారథి పర్యవేక్షణలో మెడికల్ రిప్రజెంటేటివ్స్ ఎదుర్కొంటున్న సవాళ్లపై పరిశోధన చేసినకర్రి వెంకటరమణకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పీ.హెచ్.డీ డిగ్రీనీ ప్రధానం చేశారు. విశ్వవిద్యాలయ మేనేజుమెంట్ స్టడీస్ హెడ్ డాక్టర్ ఎన్. ఉదయభాస్కర్ కో-గైడ్ గా వ్యహరించారు. వై.యన్ కళాశాల మేనేజ్మెంట్ స్టడీస్ విభాగములో ఇది మొట్ట మొదటి పీ.హెచ్.డీ కావడంతో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చిన్నమిల్లి సత్యనారాయణ వెంకటరమణ, రీసెర్చ్ గైడ్ డాక్టర్ పార్థసారథిలను అభినందించారు. ఈ పరిశోధనకు 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన సింథసిస్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.పి.వి అప్పారావు, డైరెక్టర్ డాక్టర్ ఎన్.చింతారావు, కళాశాల రీసెర్చ్ అడ్వైజర్ ఆర్.వి. సుబ్బారావు, కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, వెంకటరమణలను డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు అభినందించారు.

## విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలి



భీమవరం, మే 18 (ప్రజాపాలన ప్రతినిధి) :విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునే విధంగా విద్యను అభ్యసించాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం స్కూలుకు చెందిన ఆరుగురు విద్యార్థులను స్థానిక క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు విద్యలో గాని, ఇతర అంశాల్లో గాని ఉన్నత శిఖరాలు అధిరోహించినప్పుడు ఎంతో ఆనందపడతారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య కోసం వేలకోట్ల నిధులను ఖర్చుచేస్తూ విద్యార్థులకు బంగారు భవిష్యత్తును కల్పించే దిశగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, రేవూరి గోగురాజు, పులపర్తి శ్రీనివాస్, గంటా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై వినతి పత్రం అందజేత



గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: సోదరి , ఎమ్మెల్సీ కల్పలత గారిని కలిసి ఉపాధ్యాయ సంబంధిత విషయాలపై వినతి పత్రం ఇస్తున్న. Democratic PRTU రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి. శ్రీను, గుంటూరు జిల్లా శాఖ అధ్యక్షులు జువ్వా జ్ఞానేశ్వరరావు. ఉపాధ్యాయులకు , విధ్యాశాఖ అధికారులకు , చిన్న , చిన్న తప్పులకు వేస్తున్న పెద్ద శిక్షలపై పునఃపరిశీలించాలని , అదేవిధంగా గతంలో ఎటువంటి వేతనము తీసుకోకుండా , జూనియర్ కాలేజీలలో సర్వీసు చేసిన ఉపాధ్యాయులకు పిజిటి లుగా ఎంపిక చేసే సమయంలో ప్రిఫరెన్స్ ఇవ్వాలని సోదరి , ఎమ్మెల్సీ కల్పలత గారిని సంఘ పక్షాన కోరడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించడం జరిగింది.

# బాపట్ల అక్రమ ఇసుకను ఆపేదెవరు..?

## అధికారుల ఆదాయం మెండుగ ప్రభుత్వ ఆదాయానికి గండి



బాపట్ల జిల్లా ప్రజా పాలన మే 17: గతంలో బాపట్ల గురించి చెప్పుకోదగినవి ఏమైనా ఉన్నాయంటే విద్యా రంగం సూర్యలంక బీచ్ తప్పితే మరేమి కనపడేవి కాదు కానీ ఇప్పుడు గర్వంగా చెప్పుకోవడానికి బాపట్ల జిల్లా,మెడికల్ కాలేజ్,నర్సింగ్ కాలేజి,నాలుగు లైన్ల బైపాస్,100 అడుగుల కర్లపాలెం టు చీరాల జిబిసి రోడ్డు ఉన్నాయి, అయితే కొంతకాలం క్రితం బాపట్ల జిల్లా అభివృద్ధికి దోహదపడే బైపాస్ పనులు కొంత కాలం ఆగిపోయాయి అలాగే మెడికల్ కాలేజీ పనులు ప్రారంభం కాలేదు దీనికి కారణం ఇసుక లోటు, దీన్ని అధిగమించడానికి త్వరగా బైపాస్ పనులు పూర్తి చేయడానికి బాపట్ల శాసనసభ్యులు కోన.రఘుపతి చొరవ తీసుకొని ఊరి చివర ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగని ప్రాంతంలో వ్యవసాయం చేయని భూముల్లో ఇసుక తవ్వకాలకు మైనింగ్ శాఖ నుండి అనుమతులు ఇప్పించటం వలన బైపాస్ పనులు వేగవంతంగా జరుగుచు త్వరలో పూర్తి అయ్యే దశకు వచ్చాయి, అలాగే మెడికల్ కాలేజీకి కూడా ఇసుక అవసరం ఉండటంతో అందుకు కూడ మైనింగ్ శాఖ నుండి అనుమతులు తీసుకొని కేవలం మెడికల్ కాలేజీకి మాత్రమే ఇసుక సరఫరా చేసుకునే విధంగా అధికారులు అనుమతులు మంజూరు చేయడం జరిగింది కానీ స్వలాభం,దనాశతో కూడిన కొంతమంది ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నారు, మెడికల్ కాలేజీకి వెళ్లవలసిన ఇసుకను ప్రైవేట్ వెంచర్లకు బడ బాబుల అపార్ట్మెంట్ల నిర్మాణాలకు అక్రమంగా తరలిస్తున్నారు, పేదవారు జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలు జరుపుకునేవారు ఇసుక కావాలని అడిగితే 10,000 కు తక్కువకు పోయమని తమ ఇసుక బంగారం అని ఇసుక కావాలి అంటే 10000 ఇవ్వాల్సిందే నని వసూలు చేస్తున్నారు, ప్రైవేట్ వెంచర్లకు ఏడు వేల నుండి 9వేల లోపు తక్కువ కి తోలుతూ అధిక ఆదాయాన్ని పొందుతున్నారు, బాపట్ల పట్టణంలో కాని రూరల్ లో కాని రియల్ ఎస్టేట్ వెంచర్లకు మెరక నిమిత్తం ఇసుక తోలాలంటే వీరు మాత్రమే తోలాలి, మైనింగ్ అనుమతులు అయిపోయినా కూడా ఎటువంటి అనుమతులు పొందకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ రాత్రి వేళలో అక్రమంగా ఇసుక తరలించటం జరిగింది,కొన్ని వేల టిప్పర్ల ఇసుక లోడ్లు అక్రమంగా తరలించారు అంటే దీనిలో వారి ఆదాయం ఎంత ఉంటుందో ఊహించవచ్చు, ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని ప్రశ్నిస్తే తనకు ఎటువంటి సంబంధం లేదని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి క్వారీ అని శాసనసభ్యుని పిఎ అంతా చూసుకుంటారని తాను కేవలం మధ్యవర్తిని మాత్రమే అని అంటున్నారు, మైనింగ్ అనుమతులు ఆగిపోయి మరల ఇచ్చారు అంటూ ఇసుక తవ్వకాలు ప్రారంభించి పగటి పూట మెడికల్ కాలేజీకి ఇసుక తరలిస్తూ రాత్రి వేళల్లో బైపాస్ పక్కన వెంచెర్లకు తరలిస్తున్నారు,ఇది ఇలాగే కొనసాగితే బాపట్ల మొత్తం గుంటలు చెరువులు రియల్ ఎస్టేట్ వెంచర్లు మాత్రమే మిగులుతాయి పంట పొలాలు కనపడవు,దీనిని అరికట్టకపోతే మెడికల్ కాలేజీకి నిర్మాణ పనులకు ఇసుక కొరత ఏర్పడి కాలేజీ పనులు ఆగిపోయే పరిస్థితి లేకపోలేదు,ఇసుక తవ్వకాలు చేసిన చోట్ల పెద్ద పెద్ద చెరువులు ఏర్పడినవి ఒక్కొక్క చెరువు లోతు కనీసం 20 అడుగులు ఉంటుంది ఆ చెరువుల్లో చేపలు పెంచుతున్న నిర్వాహకులు చెరువు చుట్టూ ఎటువంటి భద్రతా చర్యలు ఏర్పాటు చేయకపోవడం పట్ల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడుతుంది అంత లోతున ఉన్న చెరువుల్లో జంతువులు కానీ చెరువులకు సమీపంలో నివాసం ఉంటున్న గ్రామ ప్రజలు కానీ చిన్న పిల్లలు కానీ వాటిలో పడితే ప్రాణాలు దక్కించుకునె అవకాశమే లేదు అధికారులు లంచాలకు అలవాటు పడి వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా వీరి వద్ద నుండి మామూళ్ళు తీసుకుంటూ చోద్యం చూస్తున్నారు,అధికారులు తమ బాధ్యతను గుర్తెరిగి సంబంధిత ఇసుక క్వారీలపై ప్రతిష్టమైన దర్యాప్తు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా ఇసుక క్వారీ నిర్వహిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

# రైతుల ప్రయోజనాల కోసమే రైతు భరోసా కేంద్రాలు: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, మే 18 (ప్రజాపాలన ప్రతినిధి) : రైతుల ప్రయోజనాల కోసమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. తాడేరు గ్రామంలో రూ 21 లక్ష 80 వేల నిధులతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు నేడు కూడా రైతులను ఆదుకున్నది వైయస్సార్ కుటుంబమేనని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతుల విద్యుత్ బకాయిలను ఒక్క సంతకంతో మాఫీ చేశారని నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులను ఆదుకోవడంలో మరో అడుగు ముందుకేసి అనేక సంక్షేమ పథకాలను రైతులకోసం అమలు చేస్తున్నారని వెల్లడించారు. మార్కెట్లో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు లభించడం లేదనీ ధరలు కూడా పెంచి అమ్ముతున్నారని గుర్తించిన ముఖ్యమంత్రి రైతులకు మరింత మేలు చేసేందుకు ప్రత్యేకంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసి వాటి ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులను మార్కెట్ ధర కంటే తక్కువధరకే విక్రయించడంతో పాటు సాగుకు సంబంధించి రైతులకు ఎప్పటికప్పుడు అనేక మెలకువలను తెలియజేసేందుకు శాస్త్రవేత్తలను కూడా అందుబాటు లోకి తీసుకు వచ్చారని ఆయన అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించడం జరిగిందని రైతులకు ధాన్యం సొమ్మును నిర్ణీత గడువు కంటే ముందుగానే చెల్లించడం జరుగుతుందని తమది రైతు ప్రభుత్వమని పేర్కొన్నారు. తాడేరు గ్రామంలో ప్రభుత్వ లక్ష్యం మేరకు గ్రామ సచివాలయ భవనాన్ని, వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని పూర్తిస్థాయిలో ప్రజలకు, రైతులకు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు కృషిచేసిన గ్రామానికి చెందిన నామన మహేష్, కోమటి రాంబాబు, పెంటపాటి నానాజీ, బండి శక్తీశ్వర సాంబమూర్తి, సంబలదీవి గణేష్ తదితరులను ఆయన అభినందించారు. అనంతరం రైతు భరోసా కేంద్రానికి స్థలం ఇచ్చిన దాతలు బండి వీరవెంకట నాగ సత్యప్రసాద్, పెనుకుదురు సీతయ్య, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, వెంకటరత్నం, సూర్యనారాయణ లను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాన్ భీమవరం మండలంలోని బేతపూడి గ్రామంలో రూ 40 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయం మేరకు గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించే దిశగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి, ఈ వ్యవస్థకు వలంటీర్లను అనుసంధానం చేశారని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జిల్లా ఎంపీపీల ఛాంబర్ అధ్యక్షులు పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, తాసిల్దార్ వై రవికుమార్, ఇంచార్జ్ ఎంపీడీవో రామచంద్ర ప్రభు, పంచాయతీరాజ్ డిఈ స్వామి నాయుడు, జెఈ లు శ్రీనివాన్, కనకారావు, ఏవో శ్రీనివాస్, ఆర్ బి కె చైర్మన్ కురెళ్ళ నాగేశ్వరరావు, ఎంపీటీసీ కూరెళ్ళ భూలక్ష్మి, కడియం వెంకటేశ్వరరావు, కొట్టి కుటుంబరావు, సమతం ఉమామహేశ్వరరావు, బుంగా ప్రహ్లాదుడు, మన సూర్య భాస్కరరావు, చినమిల్లి నాగన్న, చినమిల్లి వెంకట రాయుడు, గొట్టుముక్కల పద్మరాజు, నామన నాని, అల్లూరి కృష్ణంరాజు, కలిదిండి మురళి కృష్ణంరాజు, గంటా సుందర్ కుమార్, పాలపర్తి జోనా, సర్పంచులు తిరుమల యామిని దేవి, ఆరేటి వీరాస్వామి నాయుడు, తిరుమాని శ్రీనివాస్, కోళ్ల బాలకృష్ణ, నాగిడి నారాయణస్వామి, జల్లా కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంపై కాకినాడలో చార్జిషీట్ దాఖలు చేసిన భాజపా నేతలు




కాకినాడ ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ, మే,17. వైసీపీ ప్రభుత్వం పాలన దాడులు, దందాలు, భూకబ్జలతో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసిన ఈ ప్రభుత్వంపై కాకినాడ సిటీ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. కాకినాడ స్మార్ట్ సిటీ డబ్బులు దుర్వినియోగం అయ్యాయని, వైసిపి నాయకులు కాకినాడ మ్యాడ్ లైన్ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం కోసం అడతకట్ల నుంచి కాకినాడ కు వచ్చే మంచి నీటి పైప్ లైన్ ని అపి వేయడం వలన, కాకినాడ సిటీ కి నీటి కొరత ఏర్పడినదని, కేంద్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి అమృత పథకంలో 200 రూపాయలకే మంచినీటి కొళాయిలు పథకం దుర్వినియోగం అయ్యాయని, కాకినాడ ఉప్పుటేరుపై మూడో వంతెన పథకం అటకెక్కించడం పై, గవర్నమెంట్ ఐటిఐ వెనుక ఉన్న భూదాన బోర్డు భూమి ఆక్రమనపై, కాకినాడ మడ అడవులను పాడు చేసినందుకు గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు వైసిపి ప్రభుత్వానికి ఐదు కోట్లు జరిమానా విధించిందనీ, కుంభాభిషేకం చాపలరేవు దగ్గర మత్స్యకారుల భూములను ఆక్రమించారని, కాకినాడ పోర్ట్ భూములు, వైయస్సార్సీపి తనకా పెట్టి 300 కోట్లు ఇతర అవసరాలకు వడేసారని, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో నాలుగు సంవత్సరాలుగా ఎంఆర్ఐ సేవలు నిలుపువేశారని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇల్లు పట్టాలిచ్చి స్థలం ఇవ్వలేదనే అంశాలు పేర్కొంటూ వైసీపీ ప్రభుత్వం పై ఛార్జిషీట్ దాఖలు చేయాలని కోరారు భాజపా నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ పలువురు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10 లక్షల రూపాయల నగదును మల్లి నాగేశ్వరరావు కుటుంబసభ్యులకు అందజేసిన బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్



బాపట్ల జిల్లా ప్రజా పాలన మే 18 :గుండెపోటుతో మరణించిన సీఐ మల్లి నాగేశ్వరరావు గారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 10 లక్షల రూపాయలను సమకూర్చిన తోటి బ్యాచ్ మెట్స్.10 లక్షల రూపాయల నగదును మల్లి నాగేశ్వరరావు కుటుంబసభ్యులకు అందజేసిన బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ మార్చి 20న గుండె నొప్పితో మరణించిన మల్లినాగేశ్వరరావు,కుటుంబసభ్యులకు 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసినారు. 1996 పోలీస్ ఎస్.ఐ బ్యాచ్ కి చెందిన తోటి మిత్రుడు మల్లి నాగేశ్వరరావు నెల్లూరు జిల్లా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ సీఐ గా విధులు నిర్వహిస్తు హఠాత్ గా గుండెపోటుతో మరణించడం వల్ల చిన్నాభిన్నం అయిన అతడి కుటుంబాన్ని ఆదుకోవడం కొరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో విధులు నిర్వహిస్తున్న 1996 పోలీస్ ఎస్.ఐ బ్యాచ్ మేట్స్ అందరు కలిసి అక్షరాల 10 లక్షల రూపాయలు సమకూర్చినారు. వాటిని మే 18 గురువారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ చేతుల మీదుగా నాగేశ్వరరావు సతీమణి వెంకటలక్ష్మి, కుమారుడు అంజనీకుమార్ లకు 7 లక్షల నగదు, భర్త మరణించడంతో నాగేశ్వరరావు సంరక్షణలో జీవనం సాగిస్తున్న అతడి సోదరి వై.రాధకు 3 లక్షల రూపాయలు అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ సీఐ గా విధులు నిర్వహిస్తు మల్లి నాగేశ్వరరావు మార్చి 20న గుండె నొప్పితో మరణించారని, మార్చి 21 చీరాల పట్టణంలోని రాంనగర్ లో సీఐ స్వస్థలంలో జరిగిన అంతిమయాత్రలో స్వయంగా పాల్గొని మల్లి నాగేశ్వరరావు పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినప్పుడు వారు తీవ్ర శోకసంద్రంలో ఉన్నారన్నారు. నాగేశ్వరరావు అకాల మరణం చెందడంతో 1996 పోలీస్ బ్యాచ్ కి చెందిన తోటి బ్యాచ్ మేట్స్ మేము అండగా ఉన్నాము అని ముందుకు వచ్చి నాగేశ్వరరావు కుటుంబానికి 10 లక్షలు ఆర్థిక సాయం అందించడం హర్షించ దగ్గ విషయమన్నారు. నాగేశ్వరరావు కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని, శాఖాపరంగా కుటుంబానికి రావాల్సిన అన్ని రకాల పరిహారాలు మరియు రాయితీలు సకాలంలో అందించడానికి కృషి చేస్తామన్నారు. వారికి ఏదైనా సమస్య వస్తే నేరుగా సంప్రదించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు చీరాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.మల్లికార్జున రావు , ఎస్.బి ఇన్స్పెక్టర్ ఏ.శ్రీనివాస్ ఇతర పోలీస్ అధికారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమం




చౌడేపల్లి ప్రజాపాలన ప్రతినిధి: చౌడేపల్లి మండల స్థాయిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయుటకు జై భీమ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ వారికి స్పందన గ్రీవెన్స్ నందు దరఖాస్తు చేయడం జరిగింది కలెక్టర్ గారు రోడ్డు బిల్డింగ్ ఇంజనీర్ వారికి స్థలాన్ని పరిశీలించాలని ఆదేశించారు పుంగనూరు ఆర్ అండ్ బి డిప్యూటీ ఇంజనీర్ ఏ చంద్రశేఖర్ మరియు చౌడేపల్లి మండల తాసిల్దార్ ఎస్ మాధవ రాజు ఆదేశాల మేరకు స్థలాన్ని పరిశీలించారు చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్, చౌడేపల్లి శాఖ నూతన కార్యాలయం ముందర ఏర్పాటు చేయుటకు ఆర్ అండ్ బి వాళ్ళు సూచించారు ఈ విషయాన్ని చౌడేపల్లి వీఆర్వో నాగేంద్ర రెడ్డి గారికి సూచించారు ఈ కార్యక్రమానికి సింగల్ విండో అధ్యక్షులు రవిచంద్ర రెడ్డి సింగల్ విండో డైరెక్టర్ రమేష్ దళిత లీడర్స్ కొరపతి శ్రీనివాసులు ఎల్ఐసి లక్ష్మీనారాయణ చింతమాకులపల్లి రెడ్డప్ప సెట్టి పేట శంకర బ్యాంకు రెడ్డప్ప దళిత లీడర్స్ పాల్గొన్నారు అంబేద్కర్ విగ్రహం దాతలు కడియాల రాజన్న కడియాల మురళి టీచర్ విలేకరి గణన మీరు గత సంవత్సరం గా ఇస్తామని ఆమె చెప్పారు స్థలము కోసం చిత్తూరు కలెక్టర్ వారిని స్పందన గ్రీవెన్స్ లో కోరడమైనది.

## జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలుపే లక్ష్యం: పాటంశెట్టి సూర్యచంద్ర



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : 2019 ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసిన నాటి నుండి నేటి వరకు ఒక్క రోజు కూడా విశ్రాంతి తీసుకోకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులను కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అవసరాన్ని బట్టి ప్రజా పోరాటాలు చేస్తూ రాత్రి పగలు ప్రజల్లో మమేకమై ఉంటూ జనసేన పార్టీని ప్రజలలోకి తీసుకెళ్తున్నామని సూర్యచంద్ర తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఇంటికి జామ, నిమ్మ,దానిమ్మ, కూరగాయ ఆకుకూరల విత్తనములు పంపిణీ చేశామని నేటి నుండి ప్రతి ఇంటికి జనసేన పార్టీ ఎన్నికల గుర్తు గాజు గ్లాస్ తో పాటు పవన్ రావాలి పాలన మారాలి అనే జనసేన డోర్ స్టిక్కర్ కూడా ప్రతి ఇంటికి వేయడం జరుగుతుందని తెలిపారు నా భార్య శ్రీదేవి నేను మా ఇంటికి వెళ్లి నేటికి 526 రోజులు అయ్యిందని ఉదయం నుండి రాత్రి వరకు గ్రామం అంతా డోర్ టు డోర్ తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ జనసేన పార్టీని ప్రజల్లోకి తీసుకుని వెళుతూ రాత్రి అదే గ్రామంలో నిద్రిస్తున్నామని తెలిపారు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్న బలమైన లక్ష్యంతో జనసైనికుల సహకారంతో జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు.

## కొమ్మినేని శ్రీనివాసరావుని సత్కరించిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి : తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు ఆధ్వర్యంలో ఆ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాలెంపాటి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు పొన్నికంటి శ్రీనివాసాచారి, మామిడాల శ్రీనివాస రావు లు సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ను విజయవాడలోని ఆయన కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలుసుకుని జర్నలిస్టుల సమస్యల పై చర్చించారు. ఈ సమావేశంలో సి. ఆర్ మీడియా అకాడమీ సెక్రటరీ మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడీయా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావుని సత్కరించారు.

# ప్రభుత్వ ఆస్తులను రక్షించుకోవడం అందరి బాధ్యత

## ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఐక్య కార్యాచరణ సమితి



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన బాధ్యత ప్రజా సంఘాలపై ప్రతిపక్షాలపై, నేటి యువతపై అన్ని వ్యవస్థలపై ఉందని ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఐక్య కార్యాచరణ సమితి వక్తలు పేర్కొన్నారు. గురువారం గాంధీ నగర్ స్థానిక ప్రెస్ క్లబ్ లో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కొలను కొండ శివాజీ మాట్లాడుతూ మేకిన్ ఇండియా అంటు వంద భారత్ రైళ్ళు,ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం అంటు చైనాలో తయారు చేస్తారని అన్నారు.భావొద్వేగాలాను రెచ్చగోడుతు అధికారం చేపట్టారన్నారని అన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన అవసరం నేటి యువత పై ఉందనన్నారు. సబ్ కె సాత్ సబ్ కా వికాస్ పేరుతో దేశాన్ని హెూల్సేల్ గా ఆదానీలకు అంబానీలకు అమ్మి వేస్తున్నారని అన్నారు .ఒకనాడు ఒక గుజరాతీయుడు కోసం పోరాడితే నేటి గుజరాతీయుడు దేశాన్ని కార్పొరేట్ శక్తుల కోసం పని చేస్తున్నారని అన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరం సభ్యులు నేతి మహేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి ఆనాటి బ్రిటిష్ వాళ్ళ కన్నా ఇప్పుడున్న బిజెపి పార్టీ దాన్ని నడిపిస్తున్న క్రోని క్యాపిటలిస్ట్ గౌతమ్ఆధాని ప్రమాదకరమని అన్నారు. నేడు దేశంలో క్రోని క్యాపిటలిజం నడుస్తుందని అన్నారు. అనంతరం ఎడిటర్ ఎడిటర్ వాయిస్ సంపాదకులు రమణ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం వచ్చిన తర్వాత ఆర్థిక అసమానతలు తీవ్రంగా ఉన్నాయని వాటిని రూపుమాపేందుకు అన్ని రకాల వస్తువులు అన్ని వర్గాలు ప్రజలకు అందించేందుకు ప్రభుత్వమే కీలక రంగాల్లో ప్రవేశించి దేశంలో ఉపాధి కల్పనకే ప్రభుత్వ రంగ సంస్థలలను ఏర్పాటు చేసిందని అన్నారు. దీంతో ఆర్థిక అసమానతలు తొలగడంతోపాటు దేశ పురోగతిసాధిస్తుందననే ఆలోచనలతో మిశ్రమ ఆర్థిక విధానాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. వాటిలో విశాఖ ఉక్కు, బీహెచ్ఈఎల్, రైల్వే రంగాలు బిఎస్ఎన్ఎల్ వంటివి ఏర్పాటు చేశారని అన్నారు. అనంతరం ప్రముఖ పాత్రికేయులు దేని మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులు ప్రజల ఆస్తులని ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ పరం చేయటం 1991లో మొదలైందని ఇప్పుడు వేగం పుంజుకుందని అన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు లేకపోవడం వల్ల రిజర్వేషన్ కూడా లేకుండా పోతుందని దానితో ఆర్థిక అసమనతలకు దారి తీస్తుందని అన్నారు. భారతదేశంలో కార్పొరేట్ రౌడీయిజం సాగుతుందని అన్నారు. జిఎంఆర్ నుంచి ఎయిర్పోర్టు నౌకాశ్రమలు ఆదాని సంస్థలు లాక్కున్నారని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ భరద్వాజ మాట్లాడుతూ విద్య వైద్య రంగాల్లో నుంచి ప్రభుత్వం దాదాపు తప్పుకుందని అన్నారు. మణిపూర్ లో అల్లర్లు సృష్టించేది మణిపూర్ లోని ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకేనని ఎరుక కలిగి ఉండాలని అన్నారు. అనంతరం ప్రముఖ జర్నలిస్ట్ నగేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఇటువంటి జరుగుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు జర్నలిస్టులు వృత్తి జర్నలిస్టులుగా కాకుండా ప్రజలకు ఉపయోగపడే జర్నలిస్టులుగా ఉండాలని అన్నారు. దేశ సంపదను ఆదాని అంబానీ లకు అప్పచెప్పే కార్యక్రమం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని అన్నారు . ఈ కార్యక్రమంలో ఏబీవీ శ్రీనివాసరావు,58వడివిజన్ సిపిఐ నాయకులు భాస్కర్ రావు, పిచ్చుక శ్రీనివాస్ న్యాయవాది, కిరణ్, గంగరాజు డెల్టా న్యూస్, నాగపూర్, వార్త ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు..

## ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్న జాతీయ స్థాయి క్రికెట్ పోటీలు

### 35 పరుగులతో విజయం సాధించిన చీతర్స్ టీమ్ వైజాగ్



పర్చూరు, మే 18, ప్రజాపాలన : ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో, పర్చూరు బుగ్వేద్ ఎరీనా స్టేడియంలో జరుగు తున్న, ఏలూరి యూత్ స్పోర్ట్స్ కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, జరుగుతున్న జాతీయ స్థాయి క్రికెట్ పోటీలు ఆద్యంతం ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్నాయి. పోటీలలో భాగంగా 5వ రోజు సౌత్ జోన్ చెన్నై, చీతర్స్ వైజాగ్ ల మధ్య జరిగిన మ్యాచ్ అత్యంత ఉత్కంఠభరితంగా, ఆసక్తికరంగా సాగింది.తొలుత టాస్ వేసి, టాస్ లో గెలుపొందిన వైజాగ్ టీంకి, యద్దనపూడి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రంగయ్య చౌదరి సిల్వర్ కాయి న్ బహుకరించారు.టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న చీతర్స్ వైజాగ్ టీమ్ 20ఓవర్లో 142 పరుగులు చేసి, 9 వికెట్స్ నష్టపోయినా, హెూరా హెూరి పోటీలో 35 పరుగులతో విజయం సాధించారు. కోసూరి వంశీకృష్ణ 25బాల్స్ లో,3ఫోర్లు, 2సిక్స్ లు కొట్టి,39పరుగులు తీసి, సింహా 22బాల్స్ లో 3ఫోర్లు, 2సిక్స్ లు కొట్టి, 28పరుగులు తీసి క్రీడాభి మానులను అలరించారు. విపిన్ చంద్ర 4 ఓవర్లలో 35పరుగులు, 3వికెట్లు తీశారు. సౌత్ జోన్ చెన్నై టీమ్ బ్యా టింగ్ కి దిగి,18 ఓవర్లలో, 108 పరుగులకి ఆల్ ఔట్ అయ్యా రు. అభినవ 32బాల్స్ లో, 1ఫోర్, 1సిక్స్ లతో 33పరు గులు తీశారు. సత్య నారా యణ రాజు 3ఓవర్లలో 4వి కెట్లు తీసుకొని 11 పరుగులు చేయగా, దారెన్ స్వామి 4ఓవ ర్లలో, 24పరుగులు చేసి, 3 వికెట్లు తీశారు.చీతర్స్ వైజాగ్ టీమ్ లో 4 వికెట్లు తీసిన సత్యనారాయ ణ రాజుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవా ర్డు దక్కింది.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పర్చూరు మండల అధ్యక్షుడు షేక్ షంషు ద్దీన్, మాజీ మండల అధ్యక్షు లు మానం హరిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బేతపూడి సురేష్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దేవతోటి నాగరాజు, తులసి శ్రీను, చెరుకూరి చింపయ్య, మామిడి పాక ప్రసాద్, యువ నాయకులు విష్ణు, సమీర్, బాలు, రామాంజనేయరెడ్డి, బషీర్, మహబూబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ నగరంలో మరోసారి మత్తు ఇంజక్షన్ల కలకలం..




విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి : విశాఖ నగరంలో మరోసారి మత్తు ఇంజక్షన్ల కలకలం రేపాయి. మత్తు ఇంజక్షన్లు భారీగా పట్టుబడ్డాయి. వారం రోజులు గడవక ముందే అదే ప్రాంతంలో 2,100 మత్తు ఇంజక్షన్లు పట్టుబడ్డాయి.పెందుర్తి పరిధిలో మరో 100 ఇంజక్షన్లను సెబ్ అధికారులు పట్టుకున్నారు. ఐదు రోజుల క్రితం అల్లీపురంలో 2,500 మత్తు ఇంజక్షన్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి మత్తు ఇంజక్షన్లకు అల్లిపురం కేంద్రంగా మారుతోంది. యువతను టార్గెట్ చేస్తూ లక్షల్లో వ్యాపారం నిర్వహిస్తున్నారు.

## ఒకే లక్ష్యం... ఒకటే ఆశయం



గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో అన్ని కేడర్ ఉపాధ్యాయులకు న్యాయంజరగాలని, బదిలీలు,ప్రమోషన్లలో సమస్యాత్మకమైన వివిధఅంశాలను సమయస్ఫూర్తితో చాకచక్యంగా గౌరవ మంత్రివర్యులుగారికి వివరిస్తున్న డెమోక్రాటిక్ పిఆర్టియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘ అధినాయకులు ముఖ్యంగా జడ్పీ జూనియర్ కళాశాలలలో పిజి అర్హత కలిగిన ఎస్ఏలకు శాశ్వతప్రాతిపదికన పదోన్నతి కల్పించాలని పిజిటి లేదా జేఎల్ పేరును కన్ఫర్మ్ చేసి నిబంధనలకు అనుగుణంగా ప్రమోషన్ వల్ల కలిగే రెండు ఇంక్రిమెంట్ లను మంజూరు చేయాలని అలాగే అర్హత కలిగిన సీనియర్ హెచ్ఎంలకు ప్రిన్సిపాల్ లేదా జిఆర్-1 హెచ్ఎంగా పదోన్నతులు కల్పించాలని వివరించడం జరిగింది. దీనిపై మాన్యమంత్రివర్యులు స్పందిస్తూ, ప్రస్తుతం ఆర్థికశాఖ పూర్తిస్థాయిలో అనుమతి ఇవ్వనందున ఒక ఇంక్రిమెంట్ మాత్రమే ఇస్తామని భవిష్యత్తులో తప్పనిసరిగా వారిని పిజిటి లుగా మారుస్తామని హామీ ఇచ్చారు.. అనేక సమస్యలపై సానుకూలంగా స్పందించిన మాన్యశ్రీ మంత్రివర్యులు బొత్ససత్యనారాయణ గారికి కమిషనర్ సురేష్ కుమార్ గారికి మరియు ఉన్నతాధికారులందరికీ డెమోక్రాటిక్ పిఆర్టియు ఆంధ్రప్రదేశ్ పక్షాన కృతజ్ఞతాభివందనాలు తెలియజేసుకుంటున్నాము.

## "నేటియువత" సభ్యులకు "గ్లోబల్ ఫేమ్" అవార్డుల వెల్లువ




పల్నాడు జిల్లా .నరసరావుపేట మే 18 (ప్రజాపాలన ప్రతినిధి) షేక్ మాదల నాగూర్ "నేటియువత" అనే వాట్సాఫ్ గ్రూపును క్రియేటివ్ చేసారు.అందరూ వాట్సాఫ్ గ్రూపును సరదా కోసం,చాటింగ్ ల కోసం ఉపయోగిస్తున్న ప్రస్తుత కాలంలో అందుకు పూర్తి విరుద్ధంగా నాగూర్ ఈ నేటియువత గ్రూపు ద్వారా మిత్రుల సహాయ సహకారాలతో సేవా కార్యక్రమాలు చేయాలని సంకల్పించారు.అందుకు అనుగుణంగా ఎన్నో సేవా కార్యక్రమాలను గ్రూపు ద్వారా చేసారు.గ్రూపులోని సభ్యులు నాగూర్ చేసే సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయ,సహకారాలు అందిస్తూ తమ దాతృత్వ హృదయాన్ని చాటుకుంటున్నారు.అన్ని వాట్సాఫ్ గ్రూపులకు భిన్నంగా నేటియువత గ్రూపుకు మంచి పేరుతో పాటు ఆదరణ లభిస్తుంది. తద్వారా గ్రూపు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు జరిగాయి.వీటిన్నంటిని దృష్టిలో పెట్టుకొని హైదరాబాదుకు చెందిన "అహమ్మద్ ఆర్ట్స్" వారి ఆద్వర్యంలో గత ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభలో "గ్లోబల్ ఫేమ్" అవార్డుల కార్యక్రమంలో నేటియువత గ్రూపునకు చెందిన వివిధ రంగాలకు చెందిన ఎనిమిది మందికి అవార్డులను అందజేశారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధులుగా రంగస్థల నటులు,జబర్దస్త్ నటులు,స్థానిక ప్రజాప్రతినిధులు, బలగం మూవీ ఆర్టిస్ట్ లు పాల్గొన్నారు. వీరందరి చేతుల మీదుగా మరియు అహమ్మద్ ఆర్ట్స్ అధినేత "అహమ్మద్" చేతుల మీదుగా నేటియువత గ్రూపునకు చెందిన షేక్ నాగూర్, కూరపాటి లక్ష్మీ పూర్ణచంద్రరావు, యామర్తి రామాంజనేయులు,జవ్వాజి వెంకట సుబ్బయ్య,పాదర్తి చలమయ్య,షేక్ భాషా,బొక్కా వెంకటేశ్వర్లు,షేక్ హసీనా తదితరులకు అవార్డును అందజేసారు.అవార్డు అందుకున్న ప్రతి ఒక్కరికి అవార్డుతో పాటు ప్రశంసాపత్రం, దుశ్శాలువాతో సత్కరించడం జరిగినది.ఇన్ని అవార్డులు "నేటియువత" గ్రూపునకు రావడం పట్ల అక్కడ కార్యక్రమంలో పాల్గొన్న వారు గ్రూపు సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.నేటియువత గ్రూపు సభ్యులకు అవార్డుల రావడం పట్ల నకరికల్లు గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. గ్రామానికి చెందిన పెద్దలు,వివిధ రంగాల ప్రముఖులు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

## పర్యావరణహిత జీవన శైలిని పట్ల అవగాహన కలిగి ఉండాలి

### అటవీ సెక్షన్ అధికారి పి వెంకట్రావు

గోకవరం ప్రజా పాలన 18: మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ వారి ఆధ్వర్యంలో ప్రజలందరూ రోజు వారి జీవన విధానంలో పర్యావరణ హిత జీవన విధానం అలవార్చు కొనుటకు గాను గల ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడంలో భాగంగా ఈరోజు ఉదయం ఎనిమిది గంటలకు కామరాజుపేట గ్రామంలో ఉపాధి కూలీలు పనిచేయుచున్న ప్రదేశమునకు వెళ్లి వారికి అవగాహన కల్పించి,వారి చేత పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకొనుటగాను ప్రతిజ్ఞ చేయించుట జరిగినది.ఈ సందర్భంగా సెక్షన్ అధికారి పి వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణం పట్ల అవగాహన కలిగి ఉండి, వారి రోజువారి జీవన విధానంలో నీటిని పొదుపు చేయుట,ఇంధనమును పొదుపు చేయుట,ప్లాస్టిక్ వాడకం తగ్గించుట, ఆరోగ్యకరమైన ఆహారమును తీసుకొనుట వంటి కార్య క్రమాలు అవలంబిస్తూ ప్రతి ఒక్కరికి కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరు అవసరమైన మేరకు మాత్రమే వాహనము ఉపయోగించాలని, సాధ్యమైనంత వరకు సైకిల్ పైన ప్రయాణించాలని, అవసరమైనంత మేరకు మాత్రమే నీటిని వాడాలని, నీటిని వృధా చేయకూడదని,నీటి కుంటలను ప్రతి ఇంటి వద్ద ఏర్పాటు చేసుకొని, మనం ఉపయోగించిన నీటిని నీటి కుంటలు ద్వారా భూములోనికి ఇంకే విధంగా చూసుకోవాలని,ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని, ఎయిర్ కూలర్ లు వాడకం తగ్గించాలని, ప్రతి ఒక్కరూ విద్యుత్తును పొదుపు చేయాలని, ప్లాస్టిక్ సంచులు వాడకం తగ్గించి గుడ్డ సంచులు వాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అటవీ బీటు అధికారి డి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సిన్ ద్వారా నివారించతగిన వ్యాధుల నుండి కాపాడటంలో అడల్ట్ ఇమ్యునైజేషన్ అత్యంత కీలకం

గుంటూరు, ప్రజా పాలన ప్రతినిధి మే18 : ఆరోగ్యవంతమైన వృద్ధాప్యం అంటే 'వృద్ధాప్యంలో శ్రేయస్సును అందించే కార్యాచరణ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం మరియు నిర్వహించడం' అని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్) నిర్వచించింది. ఈ ప్రపంచ ఆరోగ్య సంస్థనే తమ 'డికేడ్ ఆఫ్ హెల్తీ ఏజింగ్- బేస్లైన్ రిపోర్ట్ 20202' నివేదికలో హెల్తీ ఏజింగ్ కోసం అతి ముఖ్యమైన వ్యూహాలలో అడల్ట్ ఇమ్యునైజేషన్ ఒకటిగా గుర్తించింది.వయసు మీద పడితే రోగ నిరోధక శక్తి కూడా తగ్గుతుంది. వయసు మీద పడిన వ్యక్తులు అతి తీవ్రమైన అంటువ్యాధులు అయిన ఇన్ఫ్లుయెంజా, న్యుమేనియా, షింగెల్స్ వంటి వాటి బారిన పడటంతో పాటుగా ఇతర సమస్యలనూ ఎదుర్కొవలసి రావొచ్చు. డాక్టర్ కె ఏ సీతారామ్, డెర్మటాలజిస్ట్ హనుమ స్కిన్కేర్ సెంటర్, గుంటూరు వారు మాట్లాడుతూ "యాభై - సంవత్సరాలు దాటిన పెద్దలు షింగెల్స్, న్యుమోనియా, ఇన్ఫ్లుయెంజా లాంటి వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు వ్యాక్సిన్లను తీసుకోవాల్సిందిగా సూచిస్తున్నాను. ఈ ఇన్ఫెక్షన్లు కారణంగా పెద్ద వయసులో ఇతరులపై ఆధారపడే అవకాశం పెరుగుతుంది. నేను 5 రోగులను ప్రతి నెలా చూస్తుంటాను. వీరంతా కూడా షింగెల్స్తో బాధపడుతుంటారు. విపరీతమైన నొప్పి కారణంగా వారు తమ రోజువారీ కార్యకలాపాలు కూడా చేయరు. వ్యాక్సినేషన్ తో ఈ వ్యాధి నివారించడంతో పాటుగా పెద్ద వయసు వ్యక్తులు నాణ్యమైన జీవితం గడిపేందుకూ తోడ్పడుతుంది" అని అన్నారు.


## అర్హులైన రైతులందరికీ చేయూతనివ్వటమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం

### ప్రతి ఒక్క రైతుకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న, ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇన్చార్జి వెంకటేష్‌లు



చీరాల, మే 18, ప్రజాపాలన : అర్హులైన రైతులందరికీ చేయూతనివ్వటమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి ఒక్క రైతుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాయితీ లు ఖచ్చితంగా అందేలా చూడాలని, ఎమ్మెల్యే కరణం బలరామ్, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నారని, పిఎసిఎస్ అధ్యక్షులు బోయిన కేశవులు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి.రమ ణారెడ్డి లు స్పష్టం చేశారు. చీరాల మండ లంలో గాంధీ నగర్ ఆర్ బీకే కి సంబంధించిన, సి హెచ్ సి సెంటర్ యొక్క జాయింట్ ఇన్స్ట్రక్షన్ చీరాల ఎంఎఓ , చీరాల పీడీసీసీబీ బ్యాంక్ మేనేజర్, పిఎసిఎస్ అధ్యక్షులు బోయిన కేశవులు ల సమక్షంలో, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ (మాబ్ చైర్ పర్సన్) కావూరి రమణా రెడ్డి వారి ఆధ్వర్యంలో జరిగింది. 2022-23 సంవత్స రానికి, ఎఫ్ ఎం-ఎస్ ఎం ఎ ఎం పథకం క్రింద, కమ్యూనిటీ హైరింగ్ సెంటర్స్ పై, అధికారు ల నుండి కేటాయించబడిన 15 ఆర్బీకే లలో, 15 కూడా 100 శాతం గ్రౌండింగ్ పూర్తి చేశారు. మొత్తంగా, రెండు పెద్ద ట్రాక్టర్లు నాలుగు డబ్ల్యూ డి, ఒక మినీ ట్రాక్టర్, ఎనిమిది రోటోవేటర్స్, మూడు రౌండ్ స్ట్రా బాలర్స్, పది తైవాన్ స్ప్రేయర్లు, నాలుగు 9 టైన్ కల్టివేట ర్, ఒక ట్రక్, రెండు డిస్క్ పడ్లర్లు, ఒక పాడీ రిపేర్, మూడు 2ఎంబీ ప్లఫ్, ఒక 3 ఎంబీ ప్లఫ్, ఒక మినీ రోటోవేటర్ లను, అర్హులైన రైతులకు అందజేశారు.మొత్తం ట్రాక్టర్లు, ట్రాక్టర్ పని ముట్లకు పూర్తి ఖరీదు రు.65.672 లక్ష లు కాగా, ప్రభుత్వ సబ్సిడీ రు.20.988 లక్షలు పోను, మిగిలిన అమౌంట్‌కు చీరాల పీడీసీ సీబీ బ్యాంకు వారు, రు.32.836 లక్షలు లోను మంజూరు చేశారని, పి.ఎ.సి.ఎస్. అధ్య క్షులు బోయిన కేశవులు, చైర్మన్ రమణా రెడ్డి లు వెల్లడించారు. కార్యక్రమంలో గాంధీనగర్, కొత్తపాలెం,వాడ రేవు గ్రామాల వి.ఏ.ఏ.లు శివ తేజస్వి, ధీరజ్, రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.


## ఎ.పి.ఇ.ఎ.పి సెట్ 2023 పరీక్షలకు 409 మంది హాజరు



చీరాల, మే 18, ప్రజాపాలన : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, టి.సి.యస్. ఐయాన్ సెంటర్ లో జరిగిన ఎ.పి ఇ.ఎ.పి సెట్ - 2023 పరీక్షలకు , 409 మంది అభ్యర్థులు హాజరయ్యారని, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు తెలియ జేశా రు. ఆంధ్ర ప్రదేశ్ లో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసి కోర్సులలో అడ్మీషన్ల కోసం, జె.యన్.టి. యు, అనంతపురం వారి ఆధ్వర్యములో, నిర్వహించ బడుచున్న ఎ.పి ఇ.ఎ.పి సెట్ -2023 పరీక్షలు యం.పి.సి. వారికి, కళాశాలలోని టి.సి. యస్ ఐయాన్ సెంటర్ నందు, మే 15 నుండి, 19వ తేది వరకు, బై.పి.సి వారికి 22 నుండి 23 వ తేది వరకు, రోజుకు 2 షిఫ్టులలో, ఆన్ లైన్ లో నిర్వహిస్తున్నారని, కళాశాల ప్రధానోధ్యాపకులు డా. మొయిద వేణు గోపాల రావు తెలిపారు. ఈ సందర్భం గా విద్యాశాఖ వారి నిబంధన లననుసరించి, విద్యార్థులను ఉదయం 7.30ల నుండి, 9గంటల వరకు, మద్యాహ్నం గం.1.30 నుండి 3 గంటల వరకు, పరీక్షా కేంద్రములోకి అనుమతించటం జరు గుతుందని తెలియజేశారు. విద్యా ర్థులు నిర్ణీత సమయం లో పరీక్షా కేంద్రానికి చేరుకోవాల న్నారు. హాల్ టికెట్ తో పాటు, సెంటర్ రూట్ మ్యాప్ డౌన్ లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు పరీక్షా కేంద్రాలవద్ద, తమ కులదృవీకరణ పత్రాలను సమర్పించాలన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలని తెలిపారు. ఉదయం 215 మందికి గాను 202 మంది, మద్యా హ్నం 215 మందికి గాను 207 మంది, మొత్తం 430మంది అభ్యర్థులకు గాను, 409 మంది అభ్యర్థులు హాజరై నట్లు తెలిపారు. ఈ పరీ క్షలకు డా.డి. కిషోర్ బాబు పరిశీలకులుగా, డా.యస్.వి.డి అనిల్‌కుమార్ డెప్యూటి సూపరింటెండెంట్ గా వ్యవహరిస్తున్నారు.

# సినిమా షో

## "టైగర్ నాగేశ్వరరావు" కోసం మోలీవుడ్ యంగ్ స్టార్.!




ప్రస్తుతం మాస్ మహారాజ రవితేజ హీరోగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా "టైగర్ నాగేశ్వరరావు" కోసం అందరికీ తెలిసిందే. దర్శకుడు మహేష్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం నిజ జీవిత సంఘటనల ఆధారంగా అయితే భారీ హంగులతో రాబోతుంది. ఇక మేకర్స్ అయితే సినిమా ఫస్ట్ లుక్ కె సాలిడ్ ప్లానింగ్స్ చేస్తుండగా నిన్ననే ఈ సినిమా కన్నడ ఫస్ట్ లుక్ ని అయితే స్టార్ హీరో శివ రాజ్ కుమార్ తో లాంచ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. ఇక ఇప్పుడు అయితే ఈ సినిమా మళయాళ లుక్ కి సంబంధించి అయితే అక్కడి యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో మన రామ్.. దుల్కర్ సల్మాన్ అయితే తన వాయిస్ ఓవర్ లో పరిచయం చేయనున్నట్టుగా మేకర్స్ ఇప్పుడు కన్ఫర్మ్ చేశారు. మొత్తానికి అయితే ఒకో భాష నుంచి ఒకో స్టార్ నటునితో సాలిడ్ ప్లానింగ్ ని మేకర్స్ చేస్తున్నారు. ఇక ఇతర భాషలకి సంబంధించి అప్డేట్స్ రానున్నాయి.

## డైరెక్టర్ లోకేష్‌తో రజనీకాంత్ చివరి సినిమా!



గత కొన్నాళ్లుగా సూపర్ స్టార్ రజనీకాంత్ చివరి సినిమా హాట్ టాపిక్ గా మారింది. కాలా నుండి, సూపర్ స్టార్ యొక్క ప్రతి చిత్రం అతని చివరిది అని పుకార్లు వస్తూనే ఉన్నాయి. కానీ రజనీ మాత్రం చేతినిండా సినిమాల్లో నటిస్తూనే ఉన్నారు. తలైవర్ తదుపరి 169వ చిత్రం జైలర్ మరియు అతని 170వ చిత్రం, %జీ% జ్ఞానవేల్ దర్శకత్వంలో మరియు అతని కుమార్తె ఐశ్వర్య యొక్క లాల్ సలామ్‌లో పవర్ ప్యాక్డ్ అతిధి పాత్రలో కనిపించనున్నారు. ఇప్పుడు, తాజా ఇంటర్వ్యూలో, ప్రఖ్యాత తమిళ దర్శకుడు మిస్కిన్ తన వ్యాఖ్యలతో అందరికీ షాక్ ఇచ్చాడు. రజనీకాంత్ తన 171వ చిత్రం కోసం విక్రమ్, లియో చిత్రాల దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో జతకట్టనున్నారు. 5 దశాబ్దాల పాటు సాగిన రజనీ కెరీర్‌లో తలైవర్ 171 చివరి సినిమా లోకేష్ తో అని మిస్కిన్ వెల్లడించారు. రజనీకాంత్ స్వయంగా లోకేష్‌ని సంప్రదించారని, ఆయనతో కలిసి పనిచేయడానికి ఆసక్తి చూపారని మిస్కిన్ చెప్పారు. సరే, తలైవర్171 సూపర్‌స్టార్ చివరిది అవుతుందా లేదా, అయితే రజనీ – లోకేష్ కలయిక వారి అభిమానులను థ్రిల్ చేయడం ఖాయం.

## సెన్సేషల్ "విరూపాక్ష"..100 కోట్ల క్లబ్ లోకి.!




మెగా సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ సంయుక్త మీనన్ కాంబినేషన్ లో దర్శకుడు కార్తీక్ దండు తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రం "విరూపాక్ష" కోసం తెలిసిందే. ఈ ఏడాది టాలీవుడ్ నుంచి వచ్చిన బిగ్గెస్ట్ హిట్స్ లో ఒకటిగా ఈ చిత్రం నిలవడమే కాకుండా సాయి ధరమ్ తేజ్ కెరీర్ లో బిగ్గెస్ట్ గ్రాసర్ గా అయితే ఈ చిత్రం నిలిచింది. ఇక ఈ చిత్రం అయితే సెన్సేషనల్ మార్క్ 100 కోట్ల గ్రాస్ క్లబ్ లో అయితే చేరినట్టుగా మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. దీనితో సాయి ధరమ్ తేజ్ తన కెరీర్ లో మొదటి 100 కోట్ల సినిమా అయ్యితే అందుకున్నాడు. అలాగే దర్శకుని కెరీర్ లో కూడా ఈ చిత్రం మొదటి 100 కోట్ల గ్రాసర్ గా అయితే నిలిచింది. ఇక ఈ చిత్రానికి అజనీష్ లోకనాథ్ సంగీతం అందించగా బి వి ఎస్ ఎన్ ప్రసాద్ నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.

## పుష్పపై ఆ హీరో రివేంజ్ గట్టిగానే



లెక్కల మాస్టారు సుకుమార్ దర్శకత్వంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన చిత్రమే 'పుష్ప ది రైజ్'. గంధపు చెక్కల స్మగ్లింగ్ నేపథ్యంతో రూపొందిన ఈ మూవీ ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం ప్రభావాన్ని చూపించింది. అంతేకాదు ఈ మూవీతో బన్నీ ఏకంగా పాన్ ఇండియా స్టార్ గా ఎదిగిపోయాడు. మొదటి భాగం సూపర్ హిట్ అవడంతో ఇప్పుడు దీనికి సీక్వెల్ గా 'పుష్ప ది రూల్' మూవీని రూపొందిస్తోన్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో శరవేగంగా సాగుతోంది. అక్కడ ప్రస్తుత షెడ్యూల్లో కొన్ని యాక్షన్ సీక్వెన్సతో పాటు కీలకమైన ఛేజింగ్స్ సీన్స్ను రూపొందిస్తోన్నారు. సూపర్ హిట్ కాంబినేషన్లో రాబోతున్న 'పుష్ప ది రూల్' మూవీలో ప్రధానంగా ఫహాద్ ఫాజిల్ చేస్తోన్న భన్వర్ సింగ్ శెకావత్ పాత్రను హైలైట్ చేయబోతున్నారు. మొదటి భాగంలో పుష్పరాజ్ అతడికి వార్నింగ్ ఇవ్వడంతో.. రెండో భాగంలో వీళ్లిద్దరి మధ్య వార్ భారీ స్థాయిలో జరగబోతుంది. ప్రస్తుతం జరుగుతోన్న భారీ షెడ్యూల్లో బన్నీ – ఫహాద్ మధ్య సన్నివేశాలను చిత్రీకరించారు. ఇక తాజా షెడ్యూల్లో ఫహాద్ ఫాజిల్ తన పార్టును పూర్తి చేసుకున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా వెల్లడించింది. ఈ మేరకు ట్విట్టర్లో ఓ ఫొటోను షేర్ చేసింది. ఇందులో అతడితో పాటు సుకుమార్ కనిపిస్తోన్నాడు. ఇక దీనికి 'పుష్పరాజ్ ను వేటాడేందుకు భన్వర్ సింగ్ శెకావత్ వర్క్ చేస్తున్నాడు. పుష్ప 2లో ఫహాద్ కీలక పార్టును పూర్తి చేసుకున్నారు. ఈ సారి పుష్ప – శెకావత్ మధ్య వార్ ను చూసేందుకు వేచి చూడలేకపోతున్నాం' అని చెప్పుకొచ్చారు. క్రేజీ కాంబినేషన్లో రాబోతున్న 'పుష్ప ది రూల్' మూవీ పై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. అందుకు తగ్గట్లుగానే దీన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తోన్నారు. ఇందులో మొదటి భాగం కంటే హై రేంజ్ యాక్షన్ సీక్వెన్స్ లు ఛేజింగ్ సీన్స్ ఉంటాయని తెలిసింది. ఇక ఇటీవలే విడుదలైన ఈ మూవీ గ్లింప్స్ వీడియోకు భారీ స్థాయిలో రెస్పాన్స్ వచ్చింది.

## గొప్ప తల్లిగా నిలిచి వారికి సరైన సమాధానం చెప్తాను




బాలీవుడ్ హీరోయిన్స్ పెళ్లి అయిన తర్వాత... పిల్లలు అయిన తర్వాత కూడా హీరోయిన్స్ గా కొనసాగుతున్నారు.. సక్సెస్ లను దక్కించుకుంటూ టాప్ స్టార్ హీరోయిన్స్ గా నిలుస్తున్నారు. కానీ సౌత్ లో మాత్రం పెళ్లి అయిన హీరోయిన్స్ ని పెద్దగా పట్టించుకోవడం లేదు. ఫిల్మ్ మేకర్స్ మాత్రమే కాకుండా ప్రేక్షకులు కూడా పెళ్లి అయిన హీరోయిన్స్ విషయంలో లైట్ తీసుకుంటున్నారు. ఒకప్పుడు పెళ్లి అయితే సౌత్ సినిమాల్లో హీరోయిన్స్ కనిపించే వారు కాదు. కానీ ఈమధ్య కాలంలో పరిస్థితి మెల్ల మెల్లగా మారుతోంది. కరోనా సమయంలో పెళ్లి చేసుకుని తల్లిగా కూడా అయిన కాజల్ అగర్వాల్ ప్రస్తుతం సినిమా ల్లో రీ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధం అయ్యింది. ఇండియన్ 2 సినిమా లో నటిస్తున్న కాజల్ అగర్వాల్ మరో వైపు బాలయ్య సినిమాలో కూడా నటిస్తోంది. వరుసగా సినిమాల్లో నటిస్తున్న కాజల్ అగర్వాల్ సోషల్ మీడియాలో వచ్చిన విమర్శలతో ఒకానొక సమయంలో చాలా బాధ పడ్డట్లుగా చెప్పుకొచ్చింది. ప్రెగ్నెంట్ గా ఉన్న సమయంలో తన బాడీ షేమింగ్స్ పై ట్రోల్స్ వచ్చాయి. ఇప్పుడు హీరోయిన్ గా నటిస్తున్న సమయంలో కొందరు తనను విమర్శిస్తున్నారు అంటూ కాజల్ అగర్వాల్ ఆవేదన వ్యక్తం చేసింది. కొడుకు భవిష్యత్తు గురించి ఆలోచించకుండా... తల్లిగా విధులు నిర్వర్తించకుండా ఎందుకు మీరు సినిమాల్లో నటించాలి అనుకుంటున్నారు అంటూ విమర్శలు వస్తున్నాయి. వారికి కాజల్ అగర్వాల్ సమాధానం ఇచ్చింది. తాను భవిష్యత్తులో గొప్ప తల్లిగా నిలిచి వారికి సరైన సమాధానం ఇస్తానంటూ కాజల్ పేర్కొంది. తల్లిగా నా బిడ్డకు గొప్ప భవిష్యత్తుని ఎలా ఇవ్వాలో నాకు తెలుసు. అందుకోసం నేను ఏం చేయాలో అదే చేస్తాను. ఎవరో ఏదో అన్నారని నేను బాధ పడను అంటూ కాజల్ అగర్వాల్ సన్నిహితుల వద్ద చెప్పుకొచ్చింది. కెరీర్ కి ఎంత ప్రాముఖ్యతను ఇస్తానో ఫ్యామిలీకి అంతకంటే ఎక్కువ ప్రాముఖ్యత ను ఇస్తానంటూ కాజల్ చెప్పుకొచ్చింది.

## రష్మికని నేను అలా అనలేదు బాబోయ్



నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఫ్యాన్స్ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ఐశ్వర్య రాజేష్ పై విమర్శలు చేస్తున్నారు. నీవెంత నీ స్థాయి ఎంత అంటూ రష్మిక అభిమానులు ఓ రేంజ్ లో సోషల్ మీడియా ద్వారా ఐశ్వర్య రాజేష్ పై తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. దాంతో ఐశ్వర్య రాజేష్ టీమ్ నుండి ఒక స్పష్టత వచ్చింది. ఈ సంఘటన పూర్తి వివరాల్లోకి వెళ్తే... వరుసగా లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేస్తున్న ఐశ్వర్య రాజేష్ త్వరలో ఫర్హాన అనే సినిమాను చేసింది. ఆ సినిమా ప్రమోషన్ లో భాగంగా హైదరాబాద్ లో ఒక మీడియా సమావేశంలో ఐశ్వర్య రాజేష్ పాల్గొంది. ఆ సందర్భంగా ఐశ్వర్య రాజేష్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. ఫర్హాన సినిమా ప్రమోషన్ లో భాగంగా మీడియాతో మాట్లాడిన సందర్భంగా పుష్ప సినిమాలోని శ్రీవల్లి పాత్రకు తాను బాగా సెట్ అవుతాను అని నా అభిప్రాయం అన్నట్లుగా ఐశ్వర్య రాజేష్ వ్యాఖ్యలు చేసింది. ఆ వ్యాఖ్యలను కొందరు కావాలని పుష్ప సినిమా లో రష్మిక కంటే కూడా తాను బాగా చేసేదాన్ని అంటూ వ్యాఖ్యలు చేసింది అంటూ ఐశ్వర్య రాజేష్ ను టార్గెట్ చేయడం జరిగింది. నిజంగానే రష్మికని ఐశ్వర్య రాజేష్ అంతటి మాట అనేసిందా అంటూ అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఐశ్వర్య రాజేష్ పై ట్రోల్స్ చేయడం మొదలు పెట్టారు. దాంతో ఐశ్వర్య రాజేష్ టీమ్ నుండి ఒక నోట్ వచ్చింది. అందులో ఐశ్వర్య రాజేష్ ఆ మీడియా సమావేశంలో అసలు రష్మిక మందన్నా ను అవమానించినట్లుగా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. పుష్ప లోని శ్రీవల్లి పాత్ర తనకు బాగా సెట్ అవుతుందని భావించింది కానీ అంతకు మించి ఏమీ లేదు అన్నట్లుగా చెప్పుకొచ్చింది. రష్మిక మందన్నా ను అవమానించినట్లుగా ఎలా అవుతుందని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. కొందరు కావాలని ఐశ్వర్య రాజేష్ ను టార్గెట్ చేస్తున్నట్లుగా అనిపిస్తుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ వివాదం విషయంలో మరీ ఆలస్యం చేయకుండా ఐశ్వర్య రాజేష్ టీమ్ నుంచి క్లారిటీ రావడంతో మరింత దూరం ఈ గొడవ వెళ్లకుండా ఉండి పోయింది అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో రష్మిక మందన్నా అభిమానుల ట్రోల్స్ ఇకనైనా ఆగుతాయేమో చూడాలి.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com